నల్లగొండ వార్త
నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 14, మార్చి 2025 16 పేజీలు





2లో...

## శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

# రంగుల పండుగ.. హోలీ



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

వసంతకాలంలో హోలీ పండగ వస్తుంది. రంగులను చల్లుకుంటూ ఆనందోత్సవాలతో పండుగను జరుపుకుంటారు. పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. రంగుల పండుగగా పిలుస్తుంటారు. హోలీ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు రోజుగా ప్రతి సంవత్సరం ఇస్తుంది. దీంతో పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో వేడుకల్లో పాల్గొంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ లలో ప్రవాస భారతీయులు కూడా హోలీ జరుపుకుంటారు.

బంగ్లాదేశ్లో ఈ పండుగను వసంతోత్సవ పండుగ అంటారు. రకరకాల రంగులను కొనుగోలు చేసుకుని ఉదయాన్నే హోలీ పండుగ ఆడుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. హోలీ పండుగ బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందగావ్, బర్సానాలలో ఘనంగా

**నేడు హోలీ పండుగ**





2 లో..

- మంటల్లో దహనమైన హోళిక
- అపాయం నుండి బయటపడ్డ ప్రహ్లాదుడు
- కృష్ణుడు పెరిగిన ప్రాంతాల్లో 16 రోజులు పండుగ వేడుకలు
- రసాయన రంగులు
- వినియోగంతో ఆరోగ్యంపై ప్రభావం
- ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని అంటున్న పోలీస్ శాఖ

# ఆగని ఇసుక.. మాఫియా!



- వాల్టా చట్టానికి తూట్లు
- అధికారుల అండలతోనే జోరుగా ఇసుక రవాణా
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం
- ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళిన క్షేత్రస్థాయిలో మౌనం
- చేతులు మారుతున్న బేరాసారాలు

**భువనగిరి, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది. అధికారుల కన్నుసన్నల్లోనే ఇసుక మాఫియా బహిరంగంగానే ఇసుకను ఇతర ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ వాగులను పిండుతూ ఇసుకను బహిరంగంగా తరలిస్తున్నా నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం అటు వైపు క న్నెత్తి



2 లో..

- ఏర్పాటుకు అవకాశం ఉన్నా ఆలస్యం ఎందుకో..
- నియోజకవర్గంలో 3 సర్కిల్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు...?
- హుజూర్నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ అయ్యే అవకాశం
- మంత్రి ఉత్తమ్ చొరవతో సాధ్యం




2 లో..

## హుజూర్‌నగర్‌లో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయానికి

# మోక్షం లభించేనా?

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మార్చి 13 ప్రభాతవార్త**

హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ సబ్ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం హుజూర్నగర్ నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతోపాటు ప్రభుత్వ శాఖలకు సంబంధించి అన్ని డివిజన్ కార్యాలయాలు కూడా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం హుజూర్నగర్ సర్కిల్ కేంద్రంగా ఉంటూ ఏడు పోలీస్ స్టేషన్ లు పనిచేస్తున్నాయి.

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు కలిగి ఉండి పోలీస్ సబ్ డివిజన్ లేని ప్రాంతాలలో పోలీస్ సబ్ డివిజన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఉండి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాలు లేని

# రంగుల పండుగ హోలీ

(మొదటి పేజీ తరువాయి..)

ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. హోలీ సందర్భంగా ఈ ప్రదేశాలు 16 రోజులపాటు పర్యాటక కేంద్రాలుగా సందర్శకులతో రద్దీగా ఉంటాయి. ప్రజలు రంగుల పొడిని రంగు నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ వేడుకలు జరుపుకుంటారు. ముందు రోజు హిరణ్య కశ్యపుని చెల్లెలైన హో లిక అనే రాక్షసి దిష్టిబొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోలిక దహన్ అంటారు. హిరణ్య కశ్యపుని చెల్లెలైనా హోళిక అనే రాక్షసి ప్రహ్లదుడిని మంటలలో వేసినప్పుడు దైవ లీలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటల్లో దహనమైంది. విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించు కుంటాడు. ఆంధ్రప్రదేశ్లో హోళిక దహన్ను కామ దహన ము అని అంటారు. ఈ పండుగ సహజంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరులో లేదా మార్చి మొదటి వారంలో వస్తుంది. వైష్ణవంలో రాక్షసులకు రాజైన హిరణ్య కశ్యపుడు ఎంతో కాలం తపస్సు చేసి తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. పగలు రాత్రి సమయంలో ఇంటి లోపల బయట భూమిపైన ఆకాశంలో మనుషుల వలన జంతువుల వల్ల అస్త్రములు శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దీంతో హిరణ్య కశ్యపుడికి దురహంకారం పెరిగి స్వర్గము భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్లను ఆరాధించడం మాని తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించాడు. ఇందుకు విరుద్ధంగా హిరణ్య కశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్య కశ్యపుడు పలుమార్లు బెదిరించినప్పటికీ ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువును ప్రార్థించేవాడు. అతని నోటిలో విషం పోస్తే అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించిన అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించగలిగాడు. హిరణ్య కశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరగా ప్రహ్లదుడిని హిరణ్య కశ్యపుడి సోదరులైన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు. మంటలనుండి రక్షించే శాలువాను ఆమె ధరించడంతో ఎలాంటి హాని జరగలేదు. ప్రహ్లదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హా లి క శాలువా ఎగిరిపోవడంతో ఆమె దహనం అవుతుంది. ఆ శాలువా ప్రహ్లదుడికి కప్పడంతో ఆయనకు ఎలాంటి హాని జరగదు. హోలికా మంటల్లో కాలిపోవడంతో ప్రజలంతా హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ పుట్టుక వివరాల గురించి రకరకాల కథలు ఉన్నాయి. ప్రేమ దేవుడైన కామదేవుడు గురించి కథ తెలుపుతుంది. పార్వతి శివుని వివాహం చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగపరచడానికి అతనిపై పూల బాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేశాడు. ఆ తర్వాత శివుడు తన త్రినేత్రాన్ని తెరిచి కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామ దేవుని భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుడిని మరలా బ్రతికిస్తాడు. కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేకపూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన తో హోలీ రోజున మంటలు వేసి ఘనంగా జరుపుకుంటారు. విశ్వవ్యాప్తంగా ప్రకాశించే పండుగ హోలీ. ప్రాథమిక పరిశోధనల ప్రకారం ఏడవ శతాబ్దంలో రత్నావళి అనే సంస్కృత నాటకంతో హోలీ పండుగ ఉత్సవాలు జరుపుకున్నారని తెలుస్తుంది. హోలీ పండుగ నిర్వహణలో రకరకాల ఆచారాలు అనుసరిస్తారు. పండుగ రోజు సాధారణ రంగులు మాత్రమే ఉపయోగించాలని చెబుతున్నారు. ప్రశాంత వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా జరుపుకోవాలని ఆదేశించారు.

గట్టి బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు రంగులు కొనుగోలు చేసుకుని హోలీ పండుగ జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. సహజమైన రంగు పొడులను చల్లుకోవడంతో ఔషధంగా పనిచేస్తుందని సాంప్రదాయకంగా రంగులను నిమ్మ కుంకుమ పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. రసాయన రంగులు ఉపయోగిస్తే హానికరమవుతుంది. రసాయన రంగులు వినియోగించవద్దని సూచిస్తున్నారు. మధ్యాహ్నం వరకు హోలీ ఆడిన తర్వాత స్థానాలను ఆచరించి ఇంటి ముఖం పడతారు.

# ఆగని ఇసుక మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

చూడకపోతుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల రాచకొండ పోలీసు కమీషనర్ సారధ్యంలో ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝులిపిస్తూ అందుకు బాధ్యులైన అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తూ ఇసుకను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన సంఘటనలు సైతం ఉన్నప్పటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం కొన్ని ప్రాంతాల్లో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని రాజాపేట మండలంలో ఇసుక అక్రమ రవాణాను మాఫియా అధికారుల కన్నుసన్నల్లోనే ఇసుకను తరలిస్తున్నారని, ఫలితంగా భూగర్భజలాలు పాతాళానికి పడిపోయి అన్నమో రామచంద్ర అంటున్నామని, అఖిలపక్షాల నేతలు నేరుగా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఈ మండలంలో మాత్రం అక్రమ ఇసుక రవాణాకు అడ్డు పడే వాతావరణం కనిపించడం లేదు. కాగా... జిల్లా పరిధిలోని వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), రామన్నపేట, తదితర మండలాల్లో జోరుగా ఇసుక మాఫియా అక్రమంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా యధేచ్ఛగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్న నిరువరించాల్సిన అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎవరైనా సాహసం చేసి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు అటు పోలీసులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే గోప్యంగా ఉంచాల్సి న అధికార యంత్రాంగమే ఇసుక మాఫియా ముఠాకే ఫలానా వ్యక్తులు ఫిర్యాదు చేస్తున్నారని సమాచారం చేరవేయడమే కాకుండా రాజీ మార్గాలు కుదుర్చుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులకు ఇసుక ట్రాక్టర్లు దొరికినా కేసులు నమోదు చేయకుండా చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా ఇసుక అక్రమ రవాణాను నిరోధించి





అక్రమార్కులపై కొరడా ఝులిపించాలని స్వాక్షాత్తు జిల్లా కలెక్టర్, రాచకొండ పోలీసు కమీషనర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా జిల్లాలో మాత్రం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వాలకు చెల్లించాల్సి న రాయల్టీని ఎగవేయడంతో పాటు వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ జోరుగా ఇతర ప్రాంతాలకు ఇసుక అక్రమ రవాణాను నిరోధించకపోతున్నా సంబంధిత అధికారులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండను తీర్చిదిద్దాలి : కలెక్టర్

నల్గొండ. ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 13

ప్రసవానంతరం వివిధ కారణాలవల్ల శిశువులు చనిపోవడాన్ని తగ్గించాలని, ఇందుకు వైద్య ఆరోగ్యశాఖతోపాటు, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఉదయాదిత్య భవన్లో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ అవగాహనలోపం, మూఢనమ్మకాలు, సకాలంలో వైద్యం అందకపోవడం తదితర కారణాలవల్ల శిశువులు చనిపోవడానికి వీలులేదని, సాధ్యమైనంతవరకు వారిని బ్రతికించేందుకు ఆశలు, ఏఎన్ఎం లతో సహ, డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో మహిళ గర్భం దాల్చినప్పటి నుండి వారి ఆరోగ్యంతో పాటు, పుట్టబోయే శిశువు ఆరోగ్యం పట్ల ,పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేయాలని, పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం ,పాలు ఎలా పట్టించాలో, ఆ తర్వాత తీసుకోవాల్సి న జాగ్రత్తలపై స్పష్టంగా తెలియజేసే బాధ్యత ఆశ, ఏ ఎన్ ఎం ల పై ఉందని అన్నారు. అన్నిపీ హెచ్ సి లు,సబ్ సెంటర్లలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. శిశువు పుట్టిన తర్వాత 42 రోజుల వరకు గమనిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే డాక్టర్ దగ్గరికి వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్లే కాకుండా శిశువు తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు శిశువును చూసిన వెంటనే వారికి ఉండే అనారోగ్యాన్ని గుర్తుపట్టే విధంగా వారిలో అవగాహన కల్పించాలని చెప్పారు. శిశువు ప్రాథమిక ఆరోగ్యం గురించి ఆలోచించాలని, బేబీని కాపాడే విషయంలో తల్లి, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. డాక్టర్లు ప్రతినెల వారి పరిధిలో రెండుసార్లు ఆశ ,ఏఎన్ఎం లతో సమావేశం ఏర్పాటు చేసి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్, డాక్టర్ వసుందర, డాక్టర్ స్వరూప ,డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ లు, ప్రాజెక్ట్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# హుజూర్నగర్‌లో.... పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయానికి మోక్షం లభించేనా....?

సుమారు 15 నియోజకవర్గాలు గుర్తించినట్లు సమాచారం. వీటిలో హుజూర్నగర్ నియోజకవర్గం కూడా ఉంది. దీంతో హుజూర్నగర్ నియోజకవర్గంలో కూడా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అవకాశం కలిగింది. గతంలో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు మండలాలను కలుపుతూ నేరేడుచర్ల కేంద్రంగా ఒక సర్కిల్ పోలీస్ స్టేషన్ , మేళ్లచెరువు, మఠంపల్లి, చింతలపాలెం మండలాలను కలుపుతూ మేళ్లచెరువు కేంద్రంగా మరొక సర్కిల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు ఉన్నత అధికారులకు అందించినట్లు సమాచారం. వీటితోపాటు హుజూర్నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను అప్గ్రేడ్ చేస్తూ హుజూర్నగర్ టౌన్, హుజూర్నగర్ రూరల్, హుజూర్నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను కలుపుతూ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అప్గ్రేడ్ అయిన హుజూర్నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ బాధ్యతలు సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ కి ఉంటాయి. హుజూర్ నగర్ లో సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలం కూడా సిద్ధంగా ఉంది. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్నగర్ లో ఇప్పటికే ట్రాన్స్ కో, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీరాజ్, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, వ్యవసాయ డివిజన్ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన డివిజన్ కార్యాలయాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. హుజూర్నగర్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మొత్తం నియోజకవర్గం పరిధిలో తొమ్మిది పోలీస్ స్టేషన్లు ఉంటాయి. దీంతో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం కూడా రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఉన్నచోట పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానిక నాయకులు అందరూ కలిసి రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తే ఆయన చొరవతో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయుట సాధ్యమవుతుంది. హుజూర్నగర్ కేంద్రంగా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా నియోజకవర్గం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. పోలీస్ స్టేషన్లు పెరగటమే కాక ఉన్నత అధికారుల పర్యవేక్షణ కూడా పెరుగుతుంది. స్టేషన్లకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో లా అండ్ ఆర్డర్ ను మరింత బలోపేతం చేసే అవకాశం ఏర్పడుతుంది. ఎస్ డి పి ఓ కార్యాలయం ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ కూడా జరిగే అవకాశం కలుగుతుంది. ప్రజలకు పోలీసులు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సులభతరం అవుతుంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అంతేకాకుండా హుజూర్నగర్ లో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు కొంత ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమే. ఇప్పటికైనా ఎస్డిపిఓ కార్యాలయం ఏర్పాటుకు ఇంకా ఎంత సమయం పడుతుందో వేచి చూడాల్సిందే.

# సోలార్ విద్యుత్ ఉత్పత్తితో స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆదాయం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త** సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోలార్ యూనిట్లను జాగ్రత్తగా పర్యవేక్షణ చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కట్టంగూరు మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెంలో ఏర్పాటుచేసిన కట్టంగూరు స్వచ్ఛ శక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. కాగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లను అయిటిపాముల స్వయం సహాయక మహిళా సంఘాలు గ్రామంలో నెలకొల్పడం జరిగింది. ఇందుకు సంబంధించి సుమారు రూ.50 లక్షల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేశారు. దీని ద్వారా అయిటిపాముల గ్రామంలో సుమారు 50 గృహాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోగా, వారు ఉత్పత్తి చేస్తున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వస్తున్న ఆదాయం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ల లోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి తదితరాంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట కట్టంగూరు రైతు ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షులు, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, స్వచ్ఛ శక్తి కేంద్రం ప్రతినిధి సుధాకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, తదితరులు ఉన్నారు. కాగా విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై పండ్లు, పూలు మొక్కల తక్కువ ధరలో రైతులకు, ప్రజలకు సరఫరా చేసేందుకు గాను నర్సరీ పెంచేందుకు స్థలాన్ని ఏర్పాటు ఇవ్వాలని నర్సింహారెడ్డి కోరగా అవసరమైన స్థలాన్ని చూడాలని ఆమె కట్టంగూర్ మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ ను ఆదేశించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోర్టీ ఫికేషన్ పట్ల అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారి పి స్వాతి



నల్గొండ ప్రభాతవార్త మార్చి 13నల్గొండ జిల్లా పానగల్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నల్లగొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆదేశానుసారం జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు ఆహార ఫోర్టిఫికేషన్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు పి స్వాతి, ఎన్ శివశంకర్ శంకర్ రెడ్డి ఆశా కార్యకర్తలకు ఆహార ఫోర్టిఫికేషన్ యొక్క ప్రాముఖ్య తను తెలియజేయడం జరిగిందిఫుడ్ ఫోర్టిఫికేషన్ (ఆహార శక్తివర్ధకత) యొక్క ఉద్దేశ్యం ఆహార పదార్థాలలో అవసరమైన పోషకాలను పెంచడం లేదా తిరిగి చేర్చడం. దీని ముఖ్య ఉద్దేశాలు:పోషక లోపాలను తగ్గించడం– ముఖ్యంగా విటమిన్లు, ఖనిజాలు లాంటి పోషకాలను సాధారణ ఆహారంలో కలిపి, పోషకాహార లోపాలను నివారించడం. సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం – ప్రజలలో రక్తహీనత (అనీమియా), దృశ్యశక్తి లోపాలు, కల్ వాపు లాంటి సమస్యలను తగ్గించడం.సులభమైన మరియు అందుబాటులో ఉన్న పరిష్కారం – పోషకాలను ఆహార పదార్థాల్లో సహజంగా కలిపి, ప్రజలు సాధారణంగా తినే ఆహారంలోనే పోషక విలువలు పెంచడం.పిల్లలు, గర్భిణీ మహిళలకు మేలు చేయడం అని వివరించడం జరిగింది పోషకాల లోపాలను నివారించడంలో ఆహార ఫోర్టిఫికేషన్ యొక్క పాత్రను వివరించి వాటి నమూనాల ద్వారా ఫ్లోర్టిఫైడ్ బియ్యం నూనె పాలు గోధుమపిండి డబుల్ ఫోర్టిఫైడ్ ఉప్పు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే లాభాలను వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప హెల్త్ ఎడ్యుకేటర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*హాలియా, (ప్రభాతవార్త, మార్చి 13:*



అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన పల్ రెడ్డి సాయి కృష్ణా రెడ్డి నిఖితల పుత్రిక శార్వీ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, పిఎసియస్(సొసైటీ) కొత్తపల్లి వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, అమ్మమ్మతాతయ్య కాలం శేఖర్ రెడ్డి రమ, చంద్రారెడ్డి, యాదగిరి రెడ్డి,కాలం శేఖర్ రెడ్డి, రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అనుముల మండలం అధ్యక్షుడు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి, బుసిరెడ్డి నరసింహారెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి, చామల జయంత్ రెడ్డి, షేక్ ముస్తాఫ,తరి నాగయ్య, చిర్రా వెంకటరెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, అనుముల కోటేష్, నితిన్ , శ్రీనాథపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

*హాలియా ప్రభాతవార్త మార్చి 13*




హాలియాలోని న్యూ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులు ఒకరోజు ముందే గురువారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నరు. హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం పాఠశాలకు సెలవు కావడంతో ఒకరోజు ముందే హోలీ పండుగను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనాది శ్రీలత ఒక ప్రకటనలోతెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతోనే హోలీ పండుగ నిర్వహించినట్లు ఆమె తెలిపారు హోలీ పండుగ ప్రజల మధ్య ఐక్యమత్యాన్ని, స్నేహ సంబంధాలను పెంపొందించేందుకు తోడ్పడుతుందని అన్నారు. హోలీ పండుగను ప్రతి ఒక్కరూ కులమతాలతో సంబంధం లేకుండా జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు హోలీలోని రంగుల వలె మీ అందరి జీవితం సప్తవర్ణ శోభితం కావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ మహిళ మృతి

*మునుగోడు,13మార్చి,ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు బైక్పైనుండి పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. మునుగోడు ఎస్ఐ ఈ.రవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన జంగా సుజాత తన తల్లి అయిన చీకటిమామిడి గ్రామానికి చెందిన తోటకూర యాదమ్మ అనారోగ్యంతో ఉండటంతో బుధవారం మట్టిపల్లి నితిన్ బైక్పై వెళ్లి మునుగోడులో వైద్యం చేయించుకొని తిరిగి గ్రామానికి వెళుతుండగా, మార్గమధ్యలో మునుగోడు గ్రామ శివారులో కార్తికేయ కాటన్ మిల్లు వద్ద గేదె అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పగా, వెనుక కూర్చున్న సుజాత,ఆమె తల్లి యాదమ్మ కిందపడటంతో వారికి గాయాలు అయ్యాయని,వెంటనే చికిత్స నిమిత్తం కొత్తపేట ఓజోన్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.కాగా అక్కడ చికిత్స పొందుతూ జంగా సుజాత మరణించినట్లు తెలిపారు.మృతురాలి భర్త వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

*మిర్యాలగూడ. మార్చి 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ సమీపంలో ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12 న నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన మారేపల్లి సైదులు( 60) మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ శివారులోని కె ఎస్ ఎ ఫంక్షన్ హాల్ లో బంధువుల వివాహానికి హాజరైయ్యాడు. అనంతరం రోడ్డు దాటుతుండగా తుంగపహడ్ నుంచి మిర్యాలగూడ వెళ్తున్న ద్వి చక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన సైదులును మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నల్గొండ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుని కుమార్తె సట్టు నాగమణి ఫిర్యాధు మేరకు ద్వి చక్ర వాహనదారుడు ఆటో ప్రసాద్ పై కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు.

## యువకుడు ఆదృశ్యం

*మిర్యాలగూడ. మార్చి 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం క్రిష్టాపురం గ్రామానికి చెందిన బుర్రి వినయ్ (23) కన్పించడం లేదని భార్య బుర్రి టీనా రాణి ఫిర్యాదు చేసినట్లు ఎస్ ఐ లక్ష్మయ్య గురువారం తెలిపారు. ఈ నెల 9 న క్రిష్ణా పురం లోని ఇంటి నుంచి తమ స్వంత గ్రా మామైన దామరచర్ల మండలం తెట్టేకుంట వెళ్లి వస్తాన ని చెప్పి వేళ్లాడు. ఫోన్ కూడా స్విచాఫ్ ఉండటంతో అనుమానం వచ్చి బంధువుల ఇళ్ళ లో చుట్టూ పక్కల వెతికిన అచూకి తెలియలేదు. దీంతో గురువారం ఫిర్యాదు చేయడంతో విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఆచూకీ తెలిసిన వారు ఎస్ ఐ 8712670189 , సిఐ 87126715151 నెంబర్లు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రమాదవశాత్తు పాడి గేదె మృతి



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మర్చి 13 :** గురువారం మండల పరిధిలోని ఆల్వాల గ్రామానికి చెందిన మద్దిమడుగు బిక్షం యొక్క రైతు పాడి గేదె ఆల్వాల గ్రామం లో ప్రమాద శాత్తువు విద్యుత్ షాక్ కొట్టి చనిపోవడం జరిగింది రోజువారీ జీవనదారం కావడం తో ఆధారం కోల్పోవడం తో విలపిస్తున్నాడు గేదె విలువ సుమారు 80,000లు ఉంటుంది అన్నారు సంబంధిత అధికారులు తగిన నష్టపరిహారం కట్టించాలి అని విలపిస్తున్నారు

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలి

**పెద్దవూర మార్చి 13 ప్రభాతవార్త** పెద్దవూర మండలం,పర్వేదుల గ్రామ పంచాయతీలో గల బిసి కాలనీ యందు సిసి రోడ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా హాజరైన పర్వేదుల మాజీ సర్పంచ్ దండ మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్దిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరడం జరిగింది.వీరితోపాటు ఈ కార్యక్రమంలో వేములబూషయ్య, ఓర్సు గోవిందు, పెరుమాళ్ళరామకృష్ణ,సుధీర్ రెడ్డీ,వెంకటేశ్వర్ల రెడ్డీ పగడోజుశ్రీను,వల్లెపు వెంకటేష్,ఓర్సు సైదులు,ఓర్సు మహేష్ ,ఓర్సు శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ చట్టం చేయకుండా ఉద్యోగ నియామకాలు తగదు



*మునగాల: మార్చి 13 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం తగదని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్ మాదిగ అన్నారు. మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్.పి. అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగల ఆధ్వర్యంలో నిరసన దీక్షలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఎం.ఎస్.పి. జిల్లాఅధికాప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, లు దీక్షలనుప్రారంభించిమాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తుందన్నారు. నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలిపారు. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించడం జరిగింది. అనంతరం నిరవధిక నిరాహార దీక్షలను విరమింపజేసిన ఎమ్మార్పీఎస్ మండలనాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు సోమపంగు గోపి, పాల్గొని నిరసనదీక్షను విరమింపచేశారు, ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి. వెంకటేశ్వర్లు, మిట్టగనుపుల రోశయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లపల్లి సైదులు, చిర్రా గణేష్, వీరబాబు, సూరి, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



*చిలుకూరు మార్చి 13 ప్రభాతవార్త*

చిలుకూరు మండలంలోని జెర్రీ పోతుల గూడెం గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అయోష ఫౌండేషన్ తరపున వార్షిక పరీక్షలు రాసేందుకు ప్యాడ్లు పెన్నులు గురువారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదోవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి చిలుకూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు అయూష ఫౌండేషన్ వారు ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నారని వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో అయుష అధ్యక్షులు ఇమ్రాన్ సభ్యులు గౌశాబేగం జానీ పాషా హనీ ఫయాజ్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి పాషా లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ముల్ల జయంతి వేడుకలు

*చిలుకూరు మార్చి 13 ప్రభాతవార్త*

చిలుకూరు మండల కేంద్రంలో తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీముళ్ళ 585వ జయంతి ఉత్సవాలను గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీముల్లా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం కుమ్మరి అనే పేరును ప్రభుత్వం ప్రజాపతి పేరుగా మార్చడం పై ఎలాంటి అభ్యంతరం లేదని అదే విధంగా భవిష్యత్తులో కుమ్మరుల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో శాలివాహన సభ్యులు పాల్గొన్నారు

## వేసవిలో ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరి



*మునగాల మార్చి 13 ప్రభాతవార్త*

వేసవిలో మండే ఎండల నుంచి తగిన రక్షణ చర్యల ద్వారా ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు వేసవిలో వడదెబ్బ గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. అనంతరం మునగాల ప్రాథమిక వైద్యశాల డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షి      కంగా అప్మరక లోకి వెళ్ళడం జరుగుతుందని అన్నారు. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలి సూచించారు .అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం, టోపి, గొడుగు, తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ప్రొబేషనరీ ఎస్సై గోపాల్ రెడ్డి , రేపాల ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, సూపర్ వైజర్స్ శ్రీనివాసులు, జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



*మునగాల మార్చి13 ప్రభాతవార్త*

తొలి తెలుగు కవయత్రి మొల్ల మాంబ 585 వ జయంతి వేడుకలను మునగాల గ్రామ శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం అండర్పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఘనంగా నిర్వహించారు మునగాల శాలివాహనవెల్ఫేర్ సొసైటీ సభ్యులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .స్వీట్లు పంచుకొని పుట్టినరోజు ఉత్సవాలను నిర్వహించుకున్నారు, మొల్లమాంబ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిందని, ఆమె 16వ శతాబ్దపు తొలి తెలుగు కవయత్రిగా అనేక కవితలు రాసి, ప్రసిద్ధి చెందినరామాయణమును తెలుగులో రాసిందని, 16వశతాబ్దంలో శ్రీకృష్ణదేవ రాయల పాలనలో ఈమె సరళమైన తెలుగు భాషలో అనేక రచనలు చేసిం దన్నారు. ఆమె సేవలను చరిత్రను సాధించిన విజయా లను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఉడుం .కృష్ణ సిరికొండ శ్రీను ,చందు సిరికొండ .గిరి ,వీరయ్య సిరికొండ రాజేష్ చంద్రయ్య రామకృష్ణ రమేష్ సిరికొండ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు అంతయ్య కొత్తపల్లి. వెంకటేశ్వర్లు , పాల బిందెల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు ప్రిన్సిపల్

*మునగాల మార్చి13 ప్రభాతవార్త*

తెలంగాణ మోడల్ స్కూల్ లో అడ్మిషన్ కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు మార్చి 20 వ తేదీవరకు పొడిగించబడిందని మునగాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీ న నిర్వహించడం జరుగుతుందని. ఆరవ తరగతిలో 100 సీట్లు. ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మునగాల ఆదర్శ పాఠశాల నందు పిఎం శ్రీ పథకంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం కార్పొరేట్ స్థాయి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, వచ్చే విద్యా సంవత్సరం మరెన్నో సదుపాయాలు అందుబాటులోకి రానున్నా యని తెలిపారు .నిబంధనల మేరకు మునగాల మండలంతో పాటు ఇతర మండలాల విద్యార్థులు కూడా పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకొని ప్రవేశ పరీక్షకు హాజరై ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కోదాడ




## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ



*నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త:*

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో గురువారం టిఎస్ యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల వీరబాబు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ప్యాడ్లు పెన్నులు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు . పరీక్షలు మంచిగా రాసి విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ సందీప్ , యూత్ నాయకులు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## అర్హులందరికీ గృహాలు ఇవ్వాలి



*నడిగూడెం, మార్చి 13, ప్రభాత వార్త:*

మండలంలోని వల్లాపురం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరు బాటలో భాగంగా గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని అన్నారు. ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం అందజేసి డబల్ బెడ్ రూమ్ నిర్మించాలన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన లబ్ధిదారులందరికీ గృహాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. సంచార జాతులైన గంగిరెద్దుల వారికి పింఛన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పి అనిఫ్, కాశ్ని సాబ్, ఆవుదొడ్డి ఎంకన్న, కాంతయ్య, కోటయ్య, వెంకటమ్మ, నాగమ్మ, పుల్లమ్మ, బూబమ్మ , ప్రసాద్, సైదులు, యాలాద్రి, పుల్లమ్మ, ఎంకమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

*నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మందుల గోపి ఉపాధ్యక్షుడిగా భారీ వెంకట్ ప్రధాన కార్యదర్శిగా నేలమర్రి నవీన్ ను ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలన్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న 6 గ్యారంటీలను గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ లేబరేటరీ రైతాంగానికి చేస్తున్న సేవలు ఎనలేనివి

*వలిగొండ మార్చి 13 ప్రభాతవార్త :*

దివిస్ లేబరేటరీ వారు రైతాంగానికి చేస్తున్న సేవలు ఎనలేనివని సంగం గ్రామ పెద్దలు కొనియాడారు. గురువారం దివిస్ లేబరేటరీ సౌజన్యంతో చేపట్టిన మండలంలోని సంగం గ్రామం నుండి గోకారం రామసముద్రం చెరువు వరకు ఉన్న ధర్మారెడ్డి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్తాచెదారాన్ని, ఉడికతీత పనులను గ్రామ పెద్దలు ప్రారంభించి మాట్లాడుతూ దివిస్ లాబరేటరీ కంపెనీ వారు గ్రామాల అభివృద్ధికి తాగునీటికి, సాగునీటికి ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాల అభివృద్ధికి పాడుతుండడం అభినందనీయమని, కంపెనీ యాజమాన్యానికి



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిస్ అధికారులు బి గోపి, జి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు బద్దం సంజీవరెడ్డి, తుర్కపల్లి సురేందర్, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన విద్యా విధానాలను బోధించాలి

*భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో గురువారం "మెంటరింగ్ బై ఎమినెంట్ ఎక్స్పర్ట్" కార్యక్రమాన్ని రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంటి అప్పల నరసింహం రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ కెవిఎస్ బెంగళూరు రీజియన్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. విద్యా విధానాల్లో నూతన మార్పులు, బోధనలో నైపుణ్యాల పెంపు, విద్యార్థుల మౌలిక అభివృద్ధికి అవసరమైన పద్ధతులపై ప్రత్యేక



సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. చంద్రమౌళి పాఠశాల ఉపాధ్యాయ సిబంది పాల్గొన్నారు. అనంతరం గంటి అప్పల నరసింహాంను సన్మానించారు.

## జూనియర్ లెక్చరర్ గా నవీన్ నియామకం పట్ల హర్షం

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త*

:మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన రొంపి నవీన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరగా నియామకం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



ఏ ఏ ఓ గా బాధ్యతలు నిర్వహిస్తూనే మరింత ఉన్నతమైన ఉద్యోగం పొందాలని ఆకాంక్షతో ముందుకు వెళ్లి డిజిటల్ హోదాలో జనగామ జిల్లా నేర్మెట్ల మండల కళాశాల జూనియర్ లెక్చరర్ గా నియమకం కావడం వల్ల కొండమడుగు గ్రామ మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, సర్పంచ్ రాంగాకృష్ణవేణి గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, యువజన సంఘాల జిల్లా నాయకులు గాండ్ల రవి, కొండమడుగు దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, చెరుకు బాల్ రాజు గౌడ్ మీసాల నరసింహ్మా లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వృద్ధులపట్ల ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త:*




మండల పరిధిలోని రాయగిరి సహృదయ అనాధాశ్రమానికి గురువారం శారద విజన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని, నైతిక విలువలు పెంచే విధంగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారద విజన్ సేవా సంస్థ అధ్యక్షుడు పాల్ సుగుణ రావు, ఉపాధ్యక్షుడు నారాయణరావు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి హుండీ లెక్కింపు

### బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 7,51,897

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:*



మండలంలోని పడమటిసోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల ముగియడంతో గురువారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ సుమతి, ఈవో నరేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య ఆధ్వర్యంలో స్వామి వారి హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ఆదాయం 7,51,897 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వా గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేష్, శ్రీశైలం, సుజాత, భాస్కర్, ఆల్వ రామకృష్ణారెడ్డి, బొమ్మగోని బసవయ్య, వాకిటి యాదిరెడ్డి, బద్దం అంజయ్య, కిషోర్ రెడ్డి, అర్చకులు రామ్ సింగ్, పూణ్యసింగ్, ఆలయ పూజారి శేఖర్, ఆలయ సిబ్బంది వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభను విజయవంతం చేయాలి

*అడ్డగూడూరు, మార్చి 13 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసినందుకుగాను ఈనెల 16న తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన జరిగే అభినందన సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్, బీసీ సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, సత్యనారాయణ, చిరంజీవి, విద్యాసాగర్, భిక్షం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు




## కొండా మల్లేశం మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*రామన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త*

మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు కొండా మల్లేశం బుధవారం గుండెపోటుతో మరణించగా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మల్లేశం మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బాధిత కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఎండి అక్రమ్, గ్రామ తాజా మాజీ సర్పంచి గుత్తా నర్సిరెడ్డి నాయకులు జెల్లా వెంకటేశం,రామిని రమేష్ గోదాసు పృథ్వీరాజ్ మోటె రమేష్ ఆకవరపు మధుబాబు కైరా కొండ నందు వనం బిక్షపతి తదితరులు ఉన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*రామన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త*



మండలంలోని వెల్లంకి మండల పరిషత్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను చక్కగా పోషించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చెన్నోజు సాయితేజ ,డీఈవోగా పి.వర్షిత ,కలెక్టర్ గా ఈ. భవ్య శ్రీ, ఎమ్మెల్యేగా ఐ.సాయి ,విద్యాశాఖ మంత్రిగా ఆర్.శివశంకర్ వ్యవహరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతం చేయడంతో పాటు వారికి అవేర్నెస్ పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్పర్సన్ పులగం సులోచన ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి ,ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి, అంగన్వాడీ టీచర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త*



అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 17,18 తేదీల్లో 48గంటల పాటు సమ్మెకు సంబంధించిన నోటీసులు బుధవారం మిర్యాలగూడ సిడిపిఓ కార్యాలయంలో కవితకు అందజేసినట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బొందు పార్వతి, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీపథకాన్ని మొబైల్ అంగన్వాడీ సెంటర్‌ను వెంటనేరద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండాఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 17న 18, తేదీల్లో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నసమావేశానికి అంగన్వాడీ సంఘాలకతీతంగా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకురాలు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీదాబేగం,షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్,ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

*చండూరు,13మార్చి,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11శాతం రిజర్వేషన్లు కల్పించాలని,ఎస్సీలను ఏబిసిడిలుగా 4 గ్రూపులుగా సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరించాలని ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు గురువారం మూడవరోజు కొనసాగించారు. వర్గీకరణ అయ్యేవరకు పలు ఉద్యోగ ఫలితాలు నిలుపుదల చేయాలని,ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు కురుపాటి శంకర్,ఎమ్మార్పిఎస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి చరణ్ ,మండల అధికార ప్రతినిధి బుషిపాక సురేష్,ఎమ్మెస్పీ ఉపాధ్యక్షులు గుండెల శ్రవణ్,ఎమ్మెస్పీ కోశాధికారి పోలె గిరి,దామెర యాదయ్య,తలారి రవి,ఎలవర్తి లింగయ్య,బుషిపాక వాసు కుమార్, బుషిపాక విజయ్,ఆకారపు ఉపేందర్,గంటేకంపు దాసు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*చండూరురూరల్,13మార్చి,ప్రభాతవార్త:*



చండూరు మండలంలో గల తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి ఎండోమెంట్ కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డితో కలిసి సమర్పించారు.అంగరంగవైభవంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తలంబ్రాలు సమర్పించారు.ఆడపడుచులు పూలు,పండ్లు ,తలంబ్రాలతో విచ్చేసి స్వామివారికి సమర్పించి, కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కళ్యాణమహోత్సవాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాలయ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు,దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి,డైరెక్టర్లు బోయపల్లి రాములు,కురుపాటి వెంకటమ్మ,జిల్లా నరసింహ,కారువంగా నరసింహాశర్మ,గ్రామ మాజీ సర్పంచులు,మాజీ చైర్మన్లు,మాజీ డైరెక్టర్లు,గ్రామ పెద్దలు,వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రత్తిపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం

*మునుగోడు,13మార్చి,ప్రభాతవార్త:*




రత్తిపల్లి గ్రామం మీదుగా ఆర్టీసి బస్సు నడిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గత రెండు రోజుల క్రితం గ్రామానికి వచ్చిన సందర్భంలో ఆయన దృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబందిత అధికారులతో మాట్లాడి రత్తిపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించారు.బస్సు నార్కెట్‌పల్లినుండి బ్రాహ్మణవెల్లెంల,రత్తిపల్లి గ్రామం మీదుగా మునుగోడు,చండూరు వరకు మూడు ట్రిప్పులు తిరగాలని అధికారులను ఆదేశించారు.గురువారం ప్రారంభమైన బస్సుకు ప్రజలతో కలిసి రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్ స్వాగతం పలికి,ఎమ్మెల్యేకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రసమల్ల వెంకన్న,మాదగోని శివ,బోల్లగిరి మల్లయ్య,బైకాని శంకర్,బొమ్మగోని వెంకటయ్యయ,పెంటయ్య,బొల్లగిరి మహేందర్, అర్జున్,శంకర్ ,బస్సు డ్రైవర్,కండక్టర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరిపంటకు నష్టపరిహారం చెల్లించాలి

...బండ శ్రీశైలం

**మునుగోడు,13మార్చి,ప్రభాతవార్త:** ఎండిన వరిపంటకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర



కమిటీ సభ్యులు బండ శ్రీశైలం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాల్వలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరి పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వరి సాగు చేసిన రైతులు 630మంది ఎండిపోయిన పంట సాగు160 ఎకరాలు,560 మంది రైతులు తాము సాగు చేసిన వరి ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయినారని అన్నారు.ప్రైవేటు అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామాలలో వ్యవసాయ,రెవెన్యూ అధికారులు సందర్శించి పంటలవారికి రైతులకు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులందరికీ రుణమాఫీ, చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్,శివర్ల వీరమల్లు, రమేష్, మల్లేష్, లక్ష్మయ్య, సైదులు,ఎల్లయ్య,రాములు,అంజయ్య,లింగస్వామి,పాల్గొన్నారు.

## ప్రారంభమైన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*చింతపల్లి,13మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తిదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక(జాతర) బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 18 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.గురువారం భక్తులు గుట్టమీద ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రతి రోజు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించి ,స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాయితి జితేందర్‌రెడ్డి,దాసరి శ్రీనివాస్‌యాదవ్,ధరణిపతి రమణారావు,కొరివి యాదగిరి,దాసరి శ్రీనివాస్‌యాదవ్,పూజారి సురభి కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

## దామెర భీమనపల్లికి ఎన్ఆర్‌జిఎస్ నిధులు మంజూరు

...సిసి రోడ్ల నిర్మాణం



*మర్రిగూడ,13మార్చి,ప్రభాతవార్త:*

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో దామెర భీమనపల్లి గ్రామానికి ఎన్ఆర్‌జిఎస్ నిధులు రూ.11లక్షలు మంజూరు కావడంతో ,అట్టి నిధులతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం జరిగింది.ఇందులో భాగంగా ఎస్సీ కాలనీలో సిసి రోడ్డును గ్రామ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు మలిగిరెడ్డి గోపాల్‌రెడ్డి,జిల్లా శంకర్,జిల్లా కృష్ణయ్య,చెక్క సురేష్,నక్క తిరుపతయ్య,కర్నాటి సత్తయ్య,ఐతరాజు పాపయ్య,జిల్లా తిరుమలేష్,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.




## తై బజార్ నిర్వహణ బహిరంగ వేలం

*మునుగోడు,13మార్చి,ప్రభాతవార్త:*

స్థానిక గ్రామపంచాతీవారిచే 2025-26 సంవత్సరానికి సంబందించి ప్రతి గురువారం నిర్వహించే పశువులసంత, తై బజార్ హక్కు బహిరంగ వేలం ఈ నెల 18వ తేదీన ఉదయం 10:30లకు గ్రామ పంచాయతీ కార్యాలయంనందు జరుగుతుందని గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## యాదగిరిని పరామర్శించిన బిల్యా

*చింతపల్లి,13మార్చి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఊకొండి యాదగిరి తండ్రి ఊకొండి గురువయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పడకంటి రాజుగౌడ్,మోగుతాల దుర్గయ్య,బాదేపల్లి నిరంజన్,లక్ష్మణ్,సాకలి వెంకటేష్,జైపాల్ నాయక్,మోతీరామ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివన్నగూడ శ్రీ నీలకంఠ రామస్వామి రధోత్సవం

**మర్రిగూడ,13మార్చి,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామం శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం నేడు జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆలయ పరిసర ప్రాంతం,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని చైర్మన్ యాదగిరి మండల పరిసర ప్రాంత భక్తులను కోరారు.

## యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

*కొండమల్లేపల్లి,13మార్చి,ప్రభాతవార్త:*




యువత, విద్యార్థులు డ్రగ్స్ ,గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్ రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ,ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాల పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ గంజాయి నిర్మూలన ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అన్నారు.నేటి యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దేశం కోసం ప్రాణార్పణ చేసి భగత్‌సింగ్ స్ఫూర్తితో యువజన ఉత్సవాలను నిర్వహించడం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ సంఘాలు సే నోటూ డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.నేటి యువతకు భగత్‌సింగ్ దిక్సూచి అని,ఆయన రాసిన వ్యాసాలలో దిశానిర్దేశం దొరుకుతుందన్నారు.యువత వాటిని చదివాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్‌సింగ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటి నాయకులు జొన్నలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్,సాయిరామ్,శరత్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన రిలే నిరాహార దీక్షలు

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త** ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సంపూర్ణమైన బిల్లును ఆమోదించిన తర్వాతనే ఏ నోటిఫికేషన్ అయినా ఏ ఉద్యోగ నైనా భర్తీ చేస్తానని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షి గా మాదిగలకు హామీ ఇచ్చారని ఏం ఆర్ పి ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మెడి శంకర్ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను మరిచిపోయి మాదిగలకు అన్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో అమలు చేయకుండానే కొందరికి కొమ్ము కాసే విధంగా గ్రూపు 1,గ్రూప్2, గ్రూప్3, గ్రూప్ 4 ఉద్యోగాల ఫలితాలను విడుదలకు సిద్ధపడటం మాదిగలను మోసం చేయడమే అని విమర్శించారు. హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్షలు చేపట్టామని తెలిపారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి



ఎరసాని గోపాల్ మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు నోముల పురుషోత్తం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణ మాదిగ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పాల రమేష్ మాదిగ, మాంకాల శ్రీను మాదిగ, జిట్టా శేఖర్ మాదిగ, జిట్టా స్వామి మాదిగ, అవురండి సోములు మాదిగ, ఏర్పుల రవి మాదిగ, యాకారి నరేందర్ మాదిగ, పెరిక ఈశ్వరయ్య మాదిగ, పోలిమేర దాసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగ అవకాశము సాధించవచ్చు

: డీఎస్పీ శివరాం రెడ్డి



**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త** క్రీడలతో మానసిక శారీరిక, ఉల్లాసంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చునని నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు. వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ కు అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారని, విద్యార్థులకు ఏమైనా ఫోన్ తో అవసరం ఉంటే తల్లిదండ్రులు దగ్గర ఉండి చదివించాలని కోరారు. అంతేకాకుండా సైబర్ నెరగాల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఓ టీ పి షేర్ చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ సైదా నాయక్, ఏస్ ఐ ధర్మా, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోతునూరి మధుసూదన్, , పాఠశాల ఎ ఓ పోల గోవర్ధన్, రాము తదితరులు ఉన్నారు

## చెట్లను నరికివేస్తే చర్యలు తప్పవు!!

అటవీ శాఖ సెక్షన్ అధికారి మల్లారెడ్డి

**చిట్యాల రూరల్, మార్చ్ 13, ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అటవీశాఖ సెక్షన్ అధికారి మల్లారెడ్డి, బీట్ అధికారి నర్సింహ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట పరిధిలో దేవాలయ పాలకవర్గం ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వృక్షాలను కలప కోత యంత్రాలతో నరికివేసి విక్రయించే ప్రయత్నం చేశారు. గమనించిన గ్రామస్తులు బుస్సు నర్సింహా, కొయగూర నర్సింహా, బొడిగె లక్ష్మయ్య, చెరుకుపల్లి సాయిలు, బత్తుల నర్సింహా, పెద్దగోని అంజన్ కుమార్ వెంటనే అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అటవీ శాఖ సెక్షన్ అధికారి మల్లారెడ్డి, బీట్ అధికారి నర్సింహ ఘటనా స్థలానికి



చేరుకుని పరిశీలించారు. సుమారు ఐదు భారీ వృక్షాలు నరికివేతకు గురైనట్లు నిర్ధారించారు. అనుమతులు లేకుండా చెట్లను నరికిన వారిపై అటవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటుగా, నరికివేసిన చెట్ల విలువను అంచనా వేసి జరిమాన విధించనున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట

సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్



**నకిరేకల్. ప్రభాత వార్త .మార్చి 13** నకరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరా పోరుబాట కార్యక్రమంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నెల్లిబండ గ్రామము మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు పైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేసిన గ్రామం యొక్క గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి పోయినవి కొంత మంది రైతులపొలాలు ఎండిపోవుచున్నాయి ఒరిగంటి శ్రీను అనే రైతు 3 ఎకరాల 20 గుంటల పొలమును కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయుచున్నాడు తాను చేసిన వరి పొలము వాటర్ లేక నీరు భూగర్భ జలాలు అడుగంటిపోయి తాను చేసిన పొలము రెండు ఎకరాల ఎండిపోయినది తాను పెట్టిన పెట్టుబడి ఎకరం ఒక్కంటికి 12 వేల రూపాయల చొప్పున కవులు మరియు ఎకరమునకు ముప్పది వేల రూపాయలు పెట్టుబడి ఖర్చులు మొత్తము కలుపుకొని ఒక ఎకరానికి 42 నుండి 45 వేల పెట్టుబడి వచ్చినది మొత్తం మూడు ఎకరముల ఇరవైది గుంటలకి ఒక లక్ష 65 వేల రూపాయలు ఖర్చులు అయినవి అని తన బాధని వెలిబుచుకున్నాడు ముఖ్యంగా నెల్లిబండ గ్రామానికి దక్షి ణం వైపు నుండి ఎస్ఎల్బీసీ మెయిన్ కెనాల్ వెళ్ళుచున్నది కానీ ఇక్కడ ఉన్న రైతులకు ఎలాంటి ఉపయోగకరంగా లేదు అధికారులు స్పందించి ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా ఆ గ్రామానికి పై భాగంలో ఉన్నటువంటి ఎర్రకుంటను రిజర్వాయర్ చేసినట్లయితే అక్కడ భూగర్భ జలాలు పెరిగి దాదాపు 80 నుండి 90 ఎకరాల పొలాలు సేద్యంలోకి వస్తాయి అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి అర్హులైన వారందరికీ పింఛన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరినారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు యానాల వెంకట రంగారెడ్డి మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**చిట్యాల రూరల్, మార్చ్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను హైదరాబాద్ హిమాయత్‌నగర్ లోని మగ్దూం భవన్ లో గురువారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గీత పనివారల సంఘం నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు బొడిగె సైదులు ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు పలువురు ఎమ్మెల్సీ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ సత్యంను శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసంఘం సహాయ కార్యదర్శి పల్లె శంకర్, నాయకులు సురిగి చలపతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## నేడు శ్రీకృష్ణా మందిరంలో కల్యాణోత్సవం

**చిట్యాల రూరల్, మార్చ్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని శ్రీకృష్ణా మందిరంలో శుక్రవారం పాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీకృష్ణా సంపూర్ణ కల్యాణోత్సవం ను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు పామనగుళ్ల వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీసత్య నారాయణ స్వామి వ్రతాలను, 108 మంది కృష్ణ భక్తులతో శ్రీవిష్ణు సహస్రనామ పారా యణం, హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం మందిరం ఆవరణలో హోళీ వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికితీయాలి

మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్



**చిట్యాల రూరల్, మార్చ్ 13, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చిట్యాల మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు మండల విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలందరినీ చేర్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్తులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రవేశం ఉండాలని తెలిపారు. వారిలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను చాటే అవకాశాలు ఇలాంటి కార్యక్రమాలు కలిగిస్తాయని పేర్కొన్నారు. సమావేశం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల ఆటపాట నృత్యాలతో సందడి చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆరెడ్ల వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మేడి ఎల్లమ్మ, దాతలు అరూరి శ్రీను, అంతటి నర్సింహా పారిజాత, జినుకల లింగస్వామి, రామచంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు యానాల నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు ఎన్. విజయలక్ష్మి ్మ ఎం. వనజ, ఎం. చంద్రకళ, విద్యా వాలంటీర్లు జ్యోత, రజిత, శిరీ, నాగలక్ష్మి ్మ, ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అవకాశం కల్పించాలని మనవి



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13** రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంజియూ క్రీడా ప్రాంగణాల వినియోగంపై తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలా దేవికి నివేదించారు విశ్వ విద్యాలయ అధికారులు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణాలను రాష్ట్ర మరియు జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్టు అభివృద్ధి చేసిన దృష్ట్యా, మున్ముందు ఖేలో ఇండియా అలాంటి జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల దేవికి విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ హరీష్ కుమార్ నేతృత్వంలో నివేదించారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యక్ష పరిశీలనకు ఆహ్వానించినట్లు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ హరీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సభ్యులు ఆచార్య సోమలింగం, శ్రీనివాసరెడ్డి, డా రామావత్ మురళి పాల్గొన్నారు.

# వయోవృద్ధులు, దివ్యాంగులకై నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 13** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని , వయోవృద్ధులు,దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోపెద్ద మొత్తంలో వయోవృద్ధులు, దివ్యాంగులు ప్రజా వాణి కి రావడం, వారి సమస్యల పరిష్కారం కోసం క్యూ లైన్లలో నిలబడలేక పోవడం వంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వయోవృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారులను ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ కై ఇదివరకే ఆదేశించడమే కాకుండా, ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖ అధికారులు సైతం హాజరై అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజావానికి పిలిపించడం జరిగింది. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సుమారు (49 )మంది వయోవృద్ధులు, దివ్యాంగులు వచ్చేసి వారి ఫిర్యాదుల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్





ఒక్కొక్క ఫిర్యాదును పిర్యాదుదారు ఎదురుగానే క్షుణ్ణంగా పరిశీలించి ఆ పిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని అక్కడే ఫిర్యాదును పరిష్కరించాలని కోరడం జరిగింది. పై స్థాయిలో పరిష్కారం అయ్యే దరఖాస్తులపై దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరికొన్ని పరిష్కారం కానీ వాటిని పరిష్కారం కావని, కోర్టు లేదా ఇతర వేదికల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆమె సూచించారు. కాగా మొదటిసారి నిర్వహించిన వయోవృద్ధులు ,దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్య క్రమానికి వచ్చిన ఫిర్యాదులలో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, సదరం సర్టిఫికెట్ల దరఖాస్తులు సమర్పించగా, వయోవృద్ధులు పోషణ కోసం దరఖాస్తులను సమర్పించారు. తమ పిల్లలు తమను చూడటం లేదని ,తమ బాగోగులను చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులను సమర్పించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి పోషణ బాగోగులను చూడకుండా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని కేసుల విషయంలో జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదులపై చట్టప్రచారం చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వయోవృద్ధుల సంఘం ,అలాగే దివ్యాంగుల సంఘం జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డి.ఆర్.ఓ వై. అశోక్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఏ అధికారులు, తదితరులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఘనంగా ప్రారంభమైన నల్లగొండ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిది గా జిల్లా కలెక్టర్ పాల్గొని స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 13** జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యతిదిగా పాల్గొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రారంభించి,జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఫ్లాగ్ ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలల సందర్శనకు వెళ్ళినప్పుడు బందోబస్తుగా వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పోలీస్ అంటేనే ఒత్తిడి తో కూడుకున్న ఉద్యోగం అని అన్నారు.పోలీస్ శాఖ లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శారీరక స్ఫూర్తితో పాటు మానసికంగా అలర్ట్ కావాలని అందుకోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల ద్వారా సమతుల్యమైన శారీరక మానసిక అభివృద్ధి పొందుతుందని అన్నారు. పోలీస్ శాఖ కు టీమ్ స్పిరిట్ చాలా ముఖ్యమన్నారు. నిత్యం




విధినిర్వహణలో ఒత్తిడిలో ఉండే పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా మంచి మేలు జరుగుతుందని ఆకాంంచారు. తమకు అవసరమైన విషయాలను కూడా పోలీస్ శాఖ లోని ముఖ్యమైన విభాగాల నుంచి సమాచారం తెప్పించుకుని దానికి అనుగుణంగా ప్రణాళికతో పనిచేస్తామన్నారు. క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పని చేసే అధికారులకు మరియు సిబ్బందికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఇవి నిత్య జీవితంలో భాగంగా చేసుకొంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలిగి ఉంటుందని ఇవి ముఖ్యంగా పోలీసు శాఖలో వివిధ డ్యూటీలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్ట్స్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు వస్తాయని వాటిని తట్టుకునేందుకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు ఓటమిని అంగీకరించి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జీవితాంతం ఇదే ఫిట్నెస్ను కొనసాగించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యం కోసమే గేమ్స్ తో పాటు పరేడ్,జిమ్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ లైఫ్ స్టైల్ గా ఉండాలని ఏంచుకోవాలని అన్నారు. ఈ పోటీలలో నల్లగొండ,మిర్యాలగూడ,దేవరకొండ డివిజన్ల తోపాటు నల్లగొండ ఏ.ఆర్ విభాగం జట్లు కూడా ప్రాతినిధ్యం వహించాయి. సుమారు 300 మంది అధికారులు సిబ్బంది ఈ పోటీలలో పాల్గొనున్నారు. క్రీడలు మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, షాట్ పుట్ తదితర క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తున్నా న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మోనిక ఐపీఎస్,ఎస్బి డీఎస్పీ రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు, టూ టౌన్ రాఘవరావు, యస్.ఐలు, ఆర్.యస్.ఐలు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పోలీసు క్రీడా కారులు పాల్గొన్నారు.




# జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు.

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 13** నేడు నిర్వహించుకోనున్న హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు హాని కలిగించకుండా జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి హోళీ పండుగ శుభాకాంక్షల తెలియజేస్తూ పండుగ ఉత్సవాలు జరుపుకునే యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలని అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపరాదని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు లు నిర్వహిస్తాం అన్నారు.మహిళ పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరైనా ఆకతాయిల మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వారి పట్ల షి టీమ్ బృందాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

# నూతన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలి నూతనంగా నియమించబడ్డ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.నార్కట్‌పల్లి మాజి జడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నల్లగొండలో.. కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు..

***నల్గొండ ప్రభాతవార్త మార్చి 13 .***

జాగృతి వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా.. నల్గొండలో కంచర్ల క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు..మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు...కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా అంతకు ముందు తులసినగర్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ,అల్పాహారాన్ని అందచేశారు..ఈ సందర్భంగా కంచర్ల రమాదేవి మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ పోరాటంలో జాగృతి సంస్థ ను స్థాపించి మహిళా లోకాన్ని జాగృత పరిచిన నాయకురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను... ప్రపంచానికి చాటి చెప్పారని.. ముఖ్యంగా.. ఆంధ్రపాలకుల చేతిలో నిరక్ష్యం కాబడ్డ బతుకమ్మ పండుగను... ఉద్యమంలో భాగం చేసి మహిళా శక్తిని చాటారన్నారు.. కేంద్ర ప్రభుత్వం ఆడబిడ్డ అనిచూడకుండా..ఎన్ని ఇబ్బందులుపెట్టినా మనో ధైర్యంతో ఎదుర్కొన్నారని. వారు ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలనీ భగవంతుడుని కోరుకుంటూ కవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు..అనంతరం.. గతవారం జరిగిన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని.. మహిళలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో..రాష్ట్ర జాగృతి నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్ కొండూరు సత్యనారాయణ, బొజ్జ వెంకన్న,బడుపుల శంకర్, గుండె బోయిన జంగయ్య,ఆటో యూనియన్ అధ్యక్షులు యాదయ్య, రాములు,పేర్ల అశోక్,రెగట్టే మహేందర్ రెడ్డి, హనుమంత రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ మహిళా నాయకులు సింగం లక్ష్మీ ్మ,మామిడి పద్మ, యాట జయప్రదా రెడ్డి,కొండ్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, గాలి రాధిక, కంచర్ల విజయ,పెటికె ఝాన్సీ, లలిత,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు



# శ్రీరామ్ సాగర్ నీళ్లు విడుదల చేసి ఎండుతున్న పంటలు కాపాడాలి

మునగాల మార్చి 13 ప్రభాతవార్త

శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా సాగు నీళ్లు విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు, గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం గొప్పగా చెప్పిన రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని రైతుబంధు నిధులు రాష్ట్రవ్యాప్తంగా కేవలం పది శాతం మాత్రమే రైతుల ఖాతాల్లో పడ్డాయని తొంబై శాతం రైతులు రైతుబంధు నిధులు రాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు, రైతులకు ఇస్తానన్న బస్తాకు 500 రైతు బోనస్ రెండు



నెలలైనా రైతుల ఖాతాల్లో జమ కాలేదని తక్షణమే రైతు రుణమాఫీ, రైతుబంధు నిధులు, మరియు 500 రూపాయల బోనస్ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అదేవిధంగా మునగాల మండలంలో నేలమర్రి, ఈదుల వాగు తండా, వెంకటరాంపురం, మాదారం, నర్సింహులగూడెం, రేపాల, జగన్నాధపురం, సీతానగరం, విజయ రాఘవపురం, కలకోవా, గ్రామాలలో రైతుల వరి పంటపొలాలు పెద్ద ఎత్తున ఎండిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసి పంట పొలాలని కాపాడడంలో నిర్లక్ష్యం వహించిందని, తద్వారా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే శ్రీరాంసాగర్ కాలువల ద్వారా సాగు నీళ్లు విడుదల చేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి మామిడి చిన్న రాములు, సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల మధ్య ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు..

... కోదాడ, మార్చి 13, ప్రభాతవార్త:



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు గురు వారం మున్సిపల్ పరిధి లోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల మధ్య వేడుకలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ అభిమాన నాయకురాలు కవిత ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లక్ష్మణ్, నాగ శేఖర్, శంకరాచారి నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి.

కోదాడ, మార్చి 13, ప్రభాతవార్త:

ఈనెల 21న కోదాడ నాభి శిలా బొడ్డు రాయి శీతల మాత అమ్మవారి ఏడవ వార్షికోత్సవన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తిథి ప్రకారంగా 21వ తారీఖున ఉదయం 4 గంటలకు బ్రహ్మ ముహూర్తాన అత్యంత వైభవంగా జరుపుటకు కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ శీతల మాత అమ్మవారి కరుణాకటాక్షంతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతుందని, అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈనెల 21న జరిగే బొడ్రాయి 7వ వార్షికోత్సవంలో పట్టణ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలాభిషేకంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాభి శిల బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, డోర్ టు డోర్ కమిటీ సభ్యులు ఆవుల రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, వేముల రాముడు, గంధం పాండు, చింతల లింగయ్య, సుంకరి నాగయ్య, తోట

## చింతలపాటి శంబయ్య మృతి బాధాకరం...

కోదాడ, మార్చి 13, ప్రభాతవార్త:



పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చింతలపాటి శంబయ్య ఆదర్శప్రాయుడని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, పలువురు పట్టణ ప్రముఖులతో కలిసిఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చింతలపాటి శంబయ్య మృతి పబ్లిక్ క్లబ్ తో పాటు, సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగారావు, ఆర్ సీతారామయ్య, పార సీతయ్య, వేనేపల్లి సత్యనారాయణ, చింతలపాటి చంద్రశేఖర్, చింతలపాటి శ్రీనివాసరావు, కే హరిబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, తోట రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## పాలవరం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా మదాసు

అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:



పాలవరం యూత్ అధ్యక్షుడిగా మదాసు సతీష్ ఎన్నికయ్యారు. గురువారం మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాదాసు సతీష్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలువగా ఆయన అభినందించారు. మాదాసు సతీష్ మాట్లాడుతూ నన్ను కొంత యూత్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షుడు, నాయకులు పుల్లయ్య గౌడ్, మట్టపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రంజాన్ మాసం పవిత్రమైనది

నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త:



నడిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు పందిటి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గల మక్కా మసీదు లో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైనది ఈ రంజాన్ మాసమని నెల రోజులపాటు కటోర దీక్షలతో నియమాలు పాటిస్తూ దైవ భక్తికి నిదర్శనమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో స్వయంగా పాల్గొని ఇఫ్తార్ విందును అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, అఫ్జల్, ఖలీల్ అహ్మద్, మౌలానా, జలీల్, బోనగిరి ఉపేందర్, దున్న ప్రవీణ్, మేకల వీరబాబు, గుండు శ్రీను, బుడే, ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

గరిడేపల్లి మార్చి 13 ప్రభాతవార్త :



మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో గురువారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులు ఎలా వ్యవహరించాలో సిబ్బంది వివరించారు. నిర్లక్ష్యంగా పొగ త్రాగటం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంటగ్యాస్ లీకేజీల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి హడావుడి పడకుండా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను చర్యలను వారు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. దీంతోపాటు అగ్ని నియంత్రించడం తమని కాపాడుకోవడంతోపాటు ఇతరులను రక్షించడంపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది రవిబాబు, ప్రశాంత్, నాగేష్, బిఇపి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ ప్రశాంతంగా జరుపు కోవాలి

నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త:

హోళీ పండుగ సందర్భంగా నడిగూడ్నే ఎస్ఐ అజయ్ కుమార్ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు అన్నారు. సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్సై తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థన మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై తెలిపారు.

## పార్టీకి ఆమె చేసిన సేవలు మరువలేని

మునగాల మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన సిపిఎం సానుభూతి పరురాలు అలుగూరి వరలక్ష్మమ్మ పార్టీ కి అందించిన సేవలు మరువలేనివని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా అన్నారు. గురువారం మునగాల లో వరలక్ష్మమ్మ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరలక్ష్మమ్మ కుటుంబం నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ కి అంకితమై పనిచేశారని గుర్తుచేశారు. ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీ గా మచ్చ లేని కమ్యూనిస్టులు గా నిలిచారని కొనియాడారు. వారి సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి తరం యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. తొలుత వరలక్ష్మమ్మ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం .వెంకటరెడ్డి, పార్టీ నాయకులు మేదరమెట్ల. వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు వుప్పుల పిచ్చమ్మ, వరలక్ష్మమ్మ కమారులు అలుగూరి వీర నారాయణ, అలుగూరి హరినాద్ బాబు, అలుగూరి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

## ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:

చట్ట విరుద్ధంగా డబ్బులను పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారంతో పేకాట వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. పేకాటరాయుళ్ల నుండి రూ.1400 తోపాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై

## పశువుల దావఖానలో ఆకస్మిక తనిఖీ

మాడుగులపల్లి, మార్చి 13ప్రభాత వార్త



మండల కేంద్రం లోని, పశు వైద్య శాలలో పశు సంవర్ధక శాఖ జిల్లా( జె డీ ) జాయింట్ డైరెక్టర్ జి వి రమేష్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా 21వ అఖిల భారత పశుగణన, రికార్డు లను, రిజిస్టర్ లను, అందుబాటులో ఉన్నమందుల స్టాక్, రోజు ఆసుపత్రి కి వచ్చి పోయే పశువుల వివరాలను మాడుగులపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పని దినాలలో ప్రతి రోజు రైతులకు అందుబాటులో ఉండాలని, పాడి, పశువులు గల రైతులకు గల పలు అపోహలు, సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలనీ తీయచేశారు.

## ఈనెల 15 నుండి ఒక పూట బడులు

త్రిపురారం. ప్రభాతవార్త:



పాఠశాల విద్యా కమిషనర్!! డైరెక్టర్ ఆఫ్ పాఠశాల విద్య ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలకు ఒక్క పూట బడులు నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పరిధిలో పనిచేసే పాఠశాలల లో ఉదయం8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు పనిచేయనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలు నిర్వహించే ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 1:00 నుండి 5 గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని, ఏప్రిల్ 23 విద్యా సంవత్సరం ముగింపు రోజ న్నారు.

## సైన్స్ ద్వారా సమాజ అభివృద్ధి సాధించవచ్చు

త్రిపురారం. ప్రభాతవార్త:



సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి నూతన ఆవిష్కరణలకు సైన్స్ వినియోగించుకొని సమాజ అభివృద్ధి దోహదపడాలని డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ సభ్యులు రవి సూరజ్, రామకృష్ణ లు అన్నారు. గురువారం మండలంలోని పెద్దదేవు లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు స్పిరిట్ ఆఫ్ గివింగ్ సైన్సెస్ అనే కార్యక్రమం ద్వారా సైన్స్ కు సంబంధించిన పలు అంశాలపై ప్రయోగాలు చేసి వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నేర్చుకోండి చేయండి" అనే కార్యక్రమంలో సైన్స్ నేర్చుకుని సమాజానికి ఉపయోగపడే సైంటిస్టులుగా తయారై శాస్త్ర సాంకేతిక రంగాలలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రమావతు రవి నాయక్, ల్యాబ్ ఉద్యోగులు నీరజ, కావ్య, రితిక, బసవరాజు, లతీఫ్, సైన్సు ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, రాములు, సైదులు, మోతిలాల్, రామారావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## క్షయ సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

. త్రిపురారం. ప్రభాతవార్త:



క్షయ రహిత సమాజం కొరకు క్షయ నియంత్రణలో భాగంగా ఈనెల 17 నుండి 30 వరకు నిర్వహించే ఇంటింటి సర్వే ను పారదర్శకంగా చేపట్టాలని మండల వైద్యాధికారి డాక్టర్ రామావత్ శంకర్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, పారా మెడికల్ సిబ్బంది, ఎమ్ ఎల్ హెచ్ పి ఇంట్లో నిర్వహించిన శిక్షణ ఆ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరిని పరిశీలించి శరీరంపై స్పర్శ లేని మచ్చలుంటే వైద్యుల దగ్గరికి పంపించి అవసరమైన చికిత్స చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధిని తరిమికొట్టడంలో మండలం ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, సూపర్ వైజర్ కమలమ్మ, ఇబ్బంది పుట్టా గోపాల్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులున్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలి

. త్రిపురారం. ప్రభాత వార్త:



వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశుసంపద వ్యాధుల బారిన పడకుండా వాటిని సంరక్షి ంచుకునేందుకు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ జీవీ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని అంజ నపల్లి గ్రామంలో గోపాల మిత్రల ఆధ్వర్యంలో పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శివ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల, తెల్ల జాతి పశువులతో పాటు జీవాలకు వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తుకు చర్యలో భాగంగా మీ శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ శిబిరంలో 49 నల్ల జాతి పశువులకు వివిధ రకాల వ్యాధులను గుర్తించి వాటికి వైద్యాన్ని అందించారని, అదేవిధంగా 36 దూడలకు విటమిన్స్, మినరల్స్ సంబంధ ఇంజక్షన్లు వేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జూలకంటి వెంకట్ రెడ్డి, అంజనపల్లి, త్రిపురారం పశు వైద్యులు డాక్టర్ సంకలమద్ది శశికళ, చందూరి నాగేంద్ర, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సయ్యద్, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు అమర్ సింగ్, ప్రభాకర్, సందీప్, అశోక్,పశు మిత్ర దుర్గా భవాని, వెంకటమ్మ తదితరులున్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రోడ్డు పనులు

వేములపల్లి,మార్చ్ 13ప్రభాత వార్త



:నల్గొండ జిల్లా వేములపల్లి మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల మహేష్ ఆధ్వర్యంలో హైవే రోడ్డు నుంచి అన్నపురెడ్డి గూడెం గ్రామానికి వెళ్తున్నటువంటి రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండటంతో వచ్చే పోయే వాహనాలకు పలు రకాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇట్టి రోడ్డు మరమతగాను జెసిబి ద్వారా చట్టాన్ని తొలగిస్తున్నారు. ప్రస్తుతం వరికోతల సీజన్ అయినందున ముఖ్యంగా పొలాలు కోసుకొని ధాన్యాన్ని మిల్లులకు వెళ్లాలంటే ట్రాక్టర్లు ఎదురెదురుగా వస్తున్నప్పుడు ఇరు పక్కల చెట్లు ఉండడంతో పలు రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారుఇట్టి విషయాన్ని గమనించిన యూత్ కాంగ్రెస్ నాయకులు చల్ల మహేష్ ,సెల్లా విజయ రెడ్డి, పొదిలి రాంబాబు అనువారు తమ సొంత ఖర్చులతో ఇట్టి రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగిస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు వర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు




## ఎస్ బీఐ బ్యాంక్ ఆవరణలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

.వేములపల్లి,మార్చ్ 13ప్రభాత వార్త:



మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన.వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ఆవరణలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన కోరారు.ఈ సందర్భంగా బుధవారం ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాల ప్రజలు ముఖ్యంగా మహిళా సంఘాలు,రైతులు,వృద్ధులు వివిధ పనుల నిమిత్తం బ్యాంకుకు వచ్చి సాయంత్రం వరకు వేచి ఉండాలి.అలాంటప్పుడు బ్యాంకు బయట ఆవరణలో టాయిలెట్స్ లేకపోవడం మరియు బ్యాంకు లోపల ఉన్న టాయిలెట్స్ కు బోర్డ్ లేకపోవడం వలన లోపల ఉందో లేదో అన్న సందేహంతో ఎవరిని అడగలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.కావున వెంటనే బ్యాంక్ ఆవరణలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సుకన్య,మహిళా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష ్మమ్మ,మాధవి,డీవైఎఫ్ఐ నాయకులు వడ్డెగాని సైదులు,కేవీపీఎస్ నాయకురాలు రాధిక, భిక్షం,వెంకన్న,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి ఒక్కపూట బడులు

మాడుగులపల్లి, మార్చి 13 ప్రభాత వార్త



పాఠశాల విద్యా కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ పాఠశాల విద్య ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలకు ఒక్క పూట బడులు నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి సి ఎచ్ వెంకటమ్మ తెలిపారు. గురువారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పరిధిలో పనిచేసే పాఠశాలల లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు పనిచేయనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలు నిర్వహించే ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఐదు గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని, ఏప్రిల్ 23 న విద్యా సంవత్సరం ముగింపు రోజని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ. మార్చి 13 ప్రభాతవార్త:

పట్టణంలోని ఎఫ్ సి ఐ విద్యుత్ ఉపకేంద్రం నుండి వచ్చే33/11 రీజు ఎఫ్ సి ఐ పారిశ్రామిక ఫీడర్ కింద లైన్ పనులు నడుస్తున్నందున ఈనెల 14న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ విద్యుత్ ఏఈ నాగేళ్ల రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యుత్ సరఫరాను ఎం ఆర్ ఐ మిల్లు పక్కన గల అన్ని మిల్లుల కు సరఫరా నిలిపివేయనున్న ట్లు తెలిపారు. రాఘవ థియేటర్ నుండి మోర్ సూపర్ మార్కెట్ వరకు రెడ్డి కాలనీలోని రామాలయం, ముత్తిరెడ్డి కుంటలో గల విద్యుత్ నియంత్రికకు సరఫరా నిలిపివేను నందున ఆయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ సిబ్బంది అధికారులకు సహకరించాలన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :*



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న గ్రంథాలయాలను అందులో ఉన్న వివిధ రకాల పుస్తకాలను సద్వి నియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల గ్రంథాల యాధికారి మాతంగి యాకోబ్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు కళాశాలలోని గ్రంథాలయంలో ఉన్న వనరులు ప్రాధాన్యత, ఉపయోగం గురించి నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాల యాల్లో ఉన్న విలువైన సమాచారం ఉన్న పుస్తకాలు చదివి పోటీ పరీక్షలో విజయం సాధించాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పేద విద్యార్థులు గ్రంథాలయాల పుస్తకాల ద్వారానే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తు న్నారని ఆయన తెలిపారు అదేవి ధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్, వన్ సబ్ స్క్రిప్షన్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అందులో ఉన్న వివిధ రకాల ఈజర్న ల్స్ ను ఈబుక్స్ ను ఉచితంగా డిజిటల్ టెక్నాలజీ ద్వారా చదువు కోవచ్చని తెలిపారు. ఈ సౌకర్యం కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లకు మాత్రమే ఉన్నదని తెలిపారు. కళాశాల ప్రిన్సి పల్ సోమపంగు రామారావు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో కాలక్షేపం చేయకుండా కళాశాల లోని గ్రంథాలయమును ఉపయోగించుకొని పఠనాసక్తిని పెంపొందించు కోవాలని సూచించారు. అదేవిధంగా లైబ్రరీ ఇన్చార్జ్ కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రియాంక మేడం మాట్లాడుతూ కళాశాల లైబ్రరీ వాట్సాప్ గ్రూప్ లో అందిస్తున్న అన్ని రకాల వార్తాపత్రికలు జర్నల్స్ మేగజైన్స్ బుక్స్ సమాచా రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా ఎంతో జ్ఞానాన్ని పెంపొందించు కోవ డమే కాకుండా మేధావుల చరిత్రలను అధ్యయనం వల్ల మంచి విలువలు పెంపొందుతాయన్నారు. ఈ సందర్భం గా కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ విభాగం తో హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ విభాగం ఎం.ఓ.యు ను కుదుర్చుకొని పరస్ప రం సహకరించుకునే ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, డాక్టర్ నగేష్, బాలరాజు నాగార్జున, స్వాతి తదితరులు పాల్గొన్నారు

## వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలి



*గరిడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :*

వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ పట్ల జాగ్రత్తలు వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి నరేష్ కోరారు. వేసవికాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల టాస్క్ ఫోర్స్ సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు దానిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, 60 సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వేసవికాలంలో వడదెబ్బ లక్షణాలు గుర్తించుటపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు. వడదెబ్బ సోకిన వారికి చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగటం, వణుకు పుట్టడం, మగతగా ఉండడం, ఫిట్స్ రావడం, పాక్షి కంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వారికి వడదెబ్బ తగిలినట్లుగా గుర్తించాలని తెలిపారు. వడదెబ్బ నుంచి రక్షణగా తరచుగా మంచినీళ్లు త్రాగడం, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళితే కాళ్లకు చెప్పులు ధరించడం, టోపీ, గొడుగు, తేలికపాటి తెల్లని కాటన్ దుస్తులను ధరించాలని తెలిపారు. రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోకూడదని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, సిహెచ్ఓ నరసింహ, ఎంఎల్ హెచ్ పి అశోక్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

*నేరేడుచర్ల మార్చి 13 ప్రభాతవార్త*



తొలి మహిళా కవయిత్రి , రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు మహిళ కుమ్మరి ఆడబిడ్డ ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలను గురువారం నేరేడుచర్లలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి లో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమం లో గరిడేపల్లి ఎస్ ఐ చలిగంటి నరేష్ , సరికొప్పుల నాగేశ్వర రావు , చీర్ల దిన్నె మహేష్,సిరికొండ ప్రేమ్ కుమార్, సిరికొండ సుధాకర్, బొడ్డుపల్లి మధు, నిమ్మనగోటి మల్లయ్య, సిలివేరు లీల, మల్లికంటి శ్రీను, దూపాటి అంజి, చిలువేరు నాగార్జున, మల్లికంటి శ్రీను,రాచకొండ సందీప్,చలిగంట ప్రసాద్,ప్రశాంత్ పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 13, ప్రభాత వార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జాగృతి ద్వారా మ హిళలందర్నీ ఏకం చేస్తూ స్వరా ష్ట్ర సాధన లో తన వంతు పాత్ర పోషించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలు హుజూర్ నగర్ పట్టణం లో గురువారం తెలంగాణ జాగృతి నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగా ణ జాగృతి జిల్లా నాయకులు ఎస్.కె మస్తాన్ అధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా గుడి లో ఎమ్మెల్సీ కవితక్క పేరు తో అర్చన కార్యక్ర మం నిర్వహించా రు.అనంతరం కేక్ కట్ చేసి ఆ తర్వాత అనాథ లు, పేదలు, వృద్ధులు,భక్తులు నాలుగు వందల మందికి అన్న దానం చేశారు. తెలంగాణ జాగృ తి నాయకులు ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిర క్షణ కై కవిత చేసిన కృషి గొప్పది అన్నారు. బడుగు బలహీ నర్గాల హక్కుల కోసం జనాభా ప్రాతిప దికన బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యో గాల్లో రిజర్వేషన్ ల కల్పన కై చట్టబద్ధత కల్పించా లని ఆమె పోరాడుతున్నారన్నా రు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న కవిత కి ఆ భగవంతుడు గొప్ప శక్తి సామ ర్థ్యాలను, అయురారోగ్యాలను ప్రసాదించాలని జన్మదినం సంద ర్భంగా కోరుకుంటున్నామన్నారు అనంతరం కోదాడ పట్టణం లో గల శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాద విద్యార్థుల వసతి గృహం సందర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయ కులు కుక్కునూ రు గోవర్ధన్, సుధాకర్, డి లక్ష్మ ్మణ్ నర్సింహ రావు, రాజేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడి యా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్, శంకరాచారి, వేణు, ముల కలపల్లి రాంబాబు బీఆర్ ఎస్ సోషల్ మీడియా నాయకు లు లంకెపల్లి నాగార్జున, తోట బిక్షం, అభిమళ్ళ నాగరాజు, కడారి రవి కుమార్, మెరిగ సాయి మొక్కా వెంకటేష్, బీఆర్ఎస్ నాయ కులు బచ్చలకూరి శ్రీను, వెంక టేష్ ప్రభా కర్,వీరాస్వామి, పన్నీరు,యాకయ్య, నజీర్, రవీందర్ పాల్గొన్నారు

## గరిమెళ్ళ కు ఘన నివాళులు

*నేరేడుచర్ల మార్చి 13 ప్రభాతవార్త*



త్తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టు ఆస్థాన గాయకుడు ప్రముఖ సంగీత విధ్వంసుడు స్వర్గీయ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల నేరేడుచర్ల అన్నమయ్య బావ వాహిని ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నమయ్య భావవాహిని గాయకులు బట్టు మధు మాట్లాడుతూ గరిమెళ్ళ సంగీతం, అన్నమయ్య సంకీర్తనలు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొణతం సత్యనారాయణరెడ్డి, సుంకర క్రాంతి కుమార్ , ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్ రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, బికోజి, రామ్మూర్తి, బాలు, గూడూరు చంద్రయ్య, బాలన కృష్ణయ్య, హుస్సేన్, అలక సైదిరెడ్డి, సతీష్, దొంతగాని వెంకటేశ్వర్లు, శ్రీను, యాదగిరి ఆర్టిస్ట్ చందు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు నియామకాలు నిలిపివేయాలి



*నేరేడుచర్లమార్చి13ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎస్ సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు నియామకాలు నిలిపివేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య డిమాండ్ చేశారుఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నేరేడుచర్ల లో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడుతూ చట్టబద్ధత కల్పించకుండా గ్రూపు 1, గ్రూపు 2, గ్రూపు3 , డి ఎస్ సి తదితరనియామకాలు చేపడితే ఎస్ సి మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు ఈ నిరసన దీక్షలో ఎం ఆర్ పి ఎస్ పట్టణఅధ్యక్షుడు నందమూరి పున్నయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు చంద్రయ్య, డప్పు కళామండలి అధ్యక్షులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు , పట్టణ ఉపాధ్యక్షులు ఇంజమూరు వెంకన్న , పట్టణ కార్యదర్శి ఇంజమూరు శంకర్ ,మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు గాదె నాగరాజు, మిడతపల్లి శ్రీను, రాపోలు అబ్రహం , ఒగ్గు వీరబాబు, నందిపాటి మట్టయ్య ,మేడి శేఖర్, ఒగ్గు లింగయ్య, బర్రి గల సైదులు తదితరులు పాల్గొన్నారు

## మాస్ లైన్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



*నేరేడుచర్ల మార్చి13 ప్రభాతవార్త*

భారత విప్లవ తేజం తిరుగుబాటు నినాదకర్త కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా ఈనెల 23 న సాయంత్రం 5 గంటలకు నేరేడుచర్లలో నిర్వహించే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బహిరంగ సభను జయప్రదం చేయాలని గురువారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలోపి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సందే సత్యమ్మ, అంబటి బిక్షం, సయ్యద్ హుస్సేన్, పిఓడబ్ల్యు అధ్యక్షురాలు లక్షి ్మ, పావని, భగత్ సింగ్ కమిటీ నాయకులు ఎర్రమల శీను, జల్ది కోటయ్య, షేక్ రజాక్, ఉబ్బపల్లి సైదులు, తాళ్లూరు రంగయ్య, వడ్లకొండ వెంకటేశ్వర్లు,, బైరమ్ ఆనంద్, పిఓడబ్ల్యూ మండల అధ్యక్షురాలు మరియమ్మ, పి ఓ డబ్ల్యు టౌన్ అధ్యక్షురాలు మల్లేశ్వరి, మాలాంబి ఫాతిమా లక్ష ్మమ్మ దుర్గమ్మ మంగమ్మ, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల మార్చి 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలో ఈ నెల 14 , 15 తేదీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్ కో ఇన్చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కె.వి గరిడేపల్లి ఫీడర్ లో మరమ్మత్తుల తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో 4 పోల్ స్ట్రక్చర్ షిఫ్టింగ్ చేసేందుకు గాను నేరేడుచర్ల పట్టణంతోపాటు ముకుందాపురం, తెలగ రామయ్య గూడెం 33 కెవి సబ్ స్టేషన్ ల పరిధిలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు వరుసగా రెండు రోజులు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



తుర్కపల్లి, మార్చ్ 13 ప్రభాతవార్త

కుమ్మరి శాలివాహన ఆడపడుచు తెలుగు రామాయణం రచయిత తొలి తెలుగు మహిళా కవిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు.తొలి తెలుగు కవయిత్రి,రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గ కన్వీనర్లు జీవిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పుల మల్లేష్,,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,మండల ఉపాధ్యక్షులు రేణికుంట భాస్కర్, బేతాల భిక్షపతి,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,పేరాల రాజు,అల్లదుర్గం సత్యనారాయణ,అన్నారం రామస్వామి,సీపీఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య,నాయకులు భూమయ్య,పెద్దులు,వల్లపు భగవంతు పాల్గొన్నారు.

జాతీయ పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన, పంపిణీతుర్కపల్లి ,మార్చ్ 13 ప్రభాతవార్తతుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో గురువారం జాతీయ పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన, పంపిణీ కార్యక్రమాన్ని జాతీయ మాంస పరిశోధన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో 130 మందికి ఒక మనిషికి 24 కోళ్లు, 20 కిలోల దాన, నీటి తొట్లు, దానా తొట్లు ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బర్నైండ్ మాట్లాడుతూ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోశాస్త్రవేత్త బసవ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాస్, డాక్టర్ రామచంద్రారెడ్డి, చంద్రారెడ్డి ,సునీత, పశు వైద్య సిబ్బంది శంషుద్దీన్, రాఘవేందర్ పెండెం ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

## సాంప్రదాయంగా కామ దహన వేడుకలు



రాజాపేట, మార్చి 13 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో కాముని దహన వేడుకలు గురువారం రాత్రి సాంప్రదాయంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మొదటగా కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మరో 6 కూడళ్ళలో కార్యక్రమం చేపట్టారు. కామ దహన కార్యక్రమం వివరాలను పలువురు తెలిపారు. చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. మరిసటి రోజు శుక్రవారం హోలీ పండుగ జరుపుకోనున్నట్లు గ్రామ పెద్దలు చెప్పారు.

## వడదెబ్బకు ఉపాధి కూలీ నర్సమ్మ మృతి

రాజాపేట, మార్చి 13 ప్రభాతవా ర్త



రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ (55) గురువారం సాయంత్రం మృతి చెందారు. ఎప్పటిలాగే భర్త ఎల్లయ్య నరసమ్మలు ఉపాధి కూలీ పని చేసేందుకు వెళ్లి ఇంటికి వచ్చిన నర్సమ్మ మంచినీళ్లు తాగి కుప్పకూలిపోయింది. ఆపస్మారక స్థితికి చేరుకున్న నరసమ్మను హుటా హుటిన రాజపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సదరు డాక్టర్ సూచనల మేరకు రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నరసమ్మ మృతి చెందింది. నరసమ్మ ఎల్లయ్యల కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండగా దళిత కుటుంబానికి చెందిన వారు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ పూర్తిగా కూలి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటి పనులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి..



. .ఆలేరు మార్చి 13 ప్రభాతవార్త

నగర పురపాలక సంఘం ప్రజలు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ కోరారు.గురువారం పురపాలక సంఘం పలు వార్డులలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఇప్పటివరకు పన్నులు చెల్లించని వారు ఎవరైతే ఉన్నారో సకాలంలో పన్నులు చెల్లించాలని, లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ బి. జగన్ మోహన్, బాలకుమార్, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓనర్ ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం.



ఆలేరు మార్చి 13 ప్రభాతవార్త

ఫోర్ వీలర్ ఓనర్ డ్రైవర్ ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ఓనర్ యూనియన్ అధ్యక్షులు మండల రామ్మూర్తి అన్నారు. గురువారం ఓనర్ యూనియన్ సభ్యులు ఎమ్మె కిషన్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, 38,700/ ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో ,డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గోరంట్ల రాజు ,గౌరవ అధ్యక్షుడు రామచందర్ రెడ్డి , కోశాధికారి,ఆలేటి రవి ,ప్రధాన కార్యదర్శి దొంతుల రాము, కర్ణాకర్ సతీష్ ,అంజిరెడ్డి ,బాబు, నాని ,ఉపేందర్ ,కిషోర్ ,కృష్ణ ,పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు



తుర్కపల్లి, మార్చ్ 13 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో గురువారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పండుగలో భాగంగా హోలీ పండుగను విద్యార్థులు రంగులు చల్లుకొని వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, కల్పన, శిరీష, లావణ్య, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు

## భవిత కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు

రాజపేట, మార్చి 13 ప్రభాతవా ర్త

రాజాపేట మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ప్రత్యేక ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఫిజియోథెరపిస్టు స్రవంతి లు హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు టీచర్ ఫిజియోథెరపిస్ట్ లపై రంగులు చల్లారు. మోదుగు పూలతో ప్రత్యేకంగా రంగులు తయారు చేశారు. పిల్లలకు హోలీ పండుగ శుభాకాంక్షలు వారు చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణ పట్ల ఎంఈఓ చందా రమేష్ సంతోషం వ్యక్తం చేసి వారికి మండలంలోని ఉపాధ్యాయులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. సాంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## శ్రీ కంఠమహేశ్వర స్వామి నిర్మాణ స్లాబ్ ప్రారంభోత్సవం.....

.ఆలేరు మార్చి 13 ప్రభాతవార్త



శ్రీ కంఠమహేశ్వర స్వామి నిర్మాణ స్లాబ్ ప్రారంభోత్సవం......ఆలేరు మార్చి 13 ప్రభాతవార్త ఆలేరు మున్సిపాలిటీ 6 వ వార్డు బహదూర్ పేట లో నూతన నిర్మాణ శ్రీ కంఠమహేశ్వర స్వామి నిర్మాణ స్లాబ్ ప్రారంభోత్సవం గౌడ సంఘం అధ్యక్షులు పల్లె మహేష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి భక్తి భావన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, సింగిల్ విండో డైరెక్టర్ కుక్క సిద్దులు, మాజీ డైరెక్టర్ కుండె సంపత్,పల్లె సతీష్, నర్సయ్య, సిద్దులు,రమేష్,దుర్గయ్య, ఎల్లేందర్,సంగి మైసయ్య వస్పరి బాలయ్య, స్వామి, వట్టిపల్లి లక్ష్మణ్, దొంతుల లక్ష్మణ్, ఎల్లేష్, సరేష్, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. 6 వ వార్డు బహదూర్ పేట లో నూతన నిర్మాణ శ్రీ కంఠమహేశ్వర స్వామి నిర్మాణ స్లాబ్ ప్రారంభోత్సవం గౌడ సంఘం అధ్యక్షులు పల్లె మహేష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి భక్తి భావన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, సింగిల్ విండో డైరెక్టర్ కుక్క సిద్దులు, మాజీ డైరెక్టర్ కుండె సంపత్,పల్లె సతీష్, నర్సయ్య, సిద్దులు,రమేష్,దుర్గయ్య, ఎల్లేందర్,సంగి మైసయ్య వస్పరి బాలయ్య, స్వామి, వట్టిపల్లి లక్ష్మణ్, దొంతుల లక్ష్మణ్, ఎల్లేష్, సరేష్, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ అధికార ప్రకటన చేయించాలి.

...ఆలేరు మార్చి 13 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణం లో ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎమ్మెల్యే ఆలేరు రెవెన్యూ డివిజన్ సంబంధించి అధికార ప్రకటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించాలని, ఆలేరు పేరుకే అసెంబ్లీ నియోజకవర్గం కానీ రంగాలలో విద్యారంగం వైద్యరంగం పరిశ్రమ సంఘం వ్యాపార రంగం అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిపోయినది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోకో కన్వీనర్ చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, సమరసింహారెడ్డి, పద్మ సుదర్శన్, కేమిడి ఉప్పలయ్య, ఎండి కుర్షి పాషా, సముద్రాల సత్యం, బాంబే రవి, బేతి కృష్ణ హరి, కామిటికారి అశోక్, నెమిలి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి సాయం

రాజపేట, మార్చి 13 ప్రభాతవార్త

రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన కొంగరి కవిత ఇటీవల మరణించగా గురువారం మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

# మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు

తిరుమలగిరి మార్చి 13 ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని రాజా నాయక్ తండాలో కళాజాతతో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపురిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు కళాజాతల ద్వారా మత్తు పదార్థాల పైన ప్రజలను చైతన్య పరచడానికి గ్రామాలలో ప్రదర్శనలు ఇస్తున్నామని చెప్పారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కవద్దని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కొణిదల కిరణ్.



సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన వరి పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

. తిరుమలగిరి మార్చి 13 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పోరుబాట లో భాగంగా తిరుమలగిరి మండలం చింతలకుంట తండా లో గురు వ్వార ఎండిన వరి పొలాలను సి పి.ఎం నాయకులు గురువారం పరిశీలించారు. ఈసందర్భగా సి పి ఎం నీల్లు రాక చేతికి వచ్చిన పంటపోలాలను.రైతులు గొర్రెల, పశువులను మేపుతున్నారని తెలిపారు. శ్రీరామ్ సాగర్ నీల్లు ఇచ్చి ఉన్న పొలాలను కాపాడాలని కోరారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆరిగోశ పడుతున్నాడని రైతు భరోసా రైతు రుణమాఫీ నేటికీ అందక రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసినా పొలాలు ఎండిపోవటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడియం లింగయ్య, చిత్తలూరు సోమయ్య, చోడే శ్రీను,చోడే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య

...తిరుమలగిరి. మార్చి 13 ప్రభాతవార్త.



సిపిఎం పార్టీ నాయకులను ముందస్తుగా ఏలాంటి సమాచారం లేకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్భందించడానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం తిరుమలగిరి మండలంలో పోలీసులు సిపిఎం పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ నిర్బంధ చర్యగా భావిస్తున్నామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం శోచనీయమని, ప్రభుత్వానికి ఏమాత్రం ప్రజల మీద చిత్తశుద్ధి ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని,లేని, పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు, అర్హులైన పేదలందరికీ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఎన్నికల ముందు వీటన్నిటిని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని తక్షణమే అమలు చేయలేదని, ఇచ్చిన వాగ్దాన అమలు చేయకపోతే స్థానిక సంస్థ ఎన్నికలలో గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, చిత్తలూరి సోమయ్య, లక్ష్మి ్మ ,శీను, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలి

తిరుమలగిరి మార్చి 13 ప్రభాతవార్త

హోళీ పండుగ సందర్భంగా నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని సిఐ తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని సీఐ విజ్ఞప్తి చేసినారు. నాగారం అర్వపల్లి తిరుమలగిరి ప్రాంతాలలో మేన్ మేన్ సెంటర్లలోనిఘా ఉన్నది, వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అని సీఐ తెలిపినారు. అలా ఎవరైనా చేసినట్లయితే చట్టపైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి మార్చి 13 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన బందెల శ్రీకాంత్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో ఇది తెలుసుకున్న అదే గ్రామనీ చెందిన కోలా రమేష్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకవెళ్ళడం తో ఆయన వెంటనే స్పంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ను 43,500వేల రూపాయల చెక్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ చెక్ ని గురువారం స్థానిక గ్రామ నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్ళి వారి కుటుంబనికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాయిని కృ బిసు బయన్న పెద్ది రామకృష్ణ పులిమామిడి అంజి తదితరులు పాల్గొన్నారు.






# మహిళల విద్యార్థుల భద్రతపై అవగాహన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లా ఎస్పి కె నరసింహ ఆదేశాల మేరకు గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి టేకుమట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల లోజిల్లా షీ టీం అధ్వర్యంలో విద్యార్థుల భద్రత, మహిళా భద్రత, చట్టాల అమలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై నీలిమ మాట్లాడుతూ మహిళల, విద్యార్థుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ కృషి చేసున్నది, ఎస్పి ఆదేశాల షీ టీం అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల రక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని అన్నారు. పూర్వకాలం నుండి సమాజంలో స్త్రీ కి ప్రత్యేక స్థానం ఉన్నది, మనకు జన్మని ఇచ్చినది ఒక స్త్రీ అనే విషయాన్ని గుర్తుంచుకుని స్త్రీ కి ప్రాముఖ్యత ఇవ్వాలని, గౌరవించాలని అన్నారు. మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా, విద్యార్థుల భద్రతలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి అన్నారు. తోటి విద్యార్థులతో మంచిగా ప్రవర్తించాలి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆదర్శంగా ఉండాలి. ఇంటర్నెట్ ద్వారా మంచిని నేర్చుకోవాలి కానీ సోషల్ మీడియా, ఇంటర్నెట్ కు బానిసలు కావద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ పేయింగ్ గేమ్స్ అడవద్దు, సైబర్ మోసాల బారిన పడకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి న బాధ్యత పిల్లలపై ఉన్నది అన్నారు.వేధింపులపై నిర్భయంగా పిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సలహా బేగం, రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రహిముద్దీన్, కానిస్టేబుల్ రవి హోమ్ గార్డ్ మజీద్, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, కృష్ణ నాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చైర్మన్ కు ఘన సన్మానం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతన బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేనారెడ్డిని గురువారం సూర్యాపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధ్యక్షులు ముశం హరి ,ప్రధాన కార్యదర్శులు గుండా శ్రీనివాస్ ,ఊట్కూరి సైదులు కోశాధికారులు చందన లింగయ్య ,కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ మానసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలంలో లో-ఓల్టేజి సమస్య పరిష్కారం కోసం నిరంతర కృషి

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

విద్యుత్ లో-ఓల్టేజి సమస్యలను పరిష్కరించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడని మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ, కొయ్యలగూడెం, పంతంగి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను గురువారం వారు ప్రారంభించారు. ఈ సదంర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరతంరం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా కొయ్యలగూడెంలో మంచిటీ వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మండల ట్రాన్స్‌కో ఎఈ సతీష్, బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఉబ్బు వెంకటయ్య, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మాజీ కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, పోలోజ శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణ, సందగళ్ల సతీష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్,



యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, రాచకొండ భార్గవ్, ఉప్పు భద్రయ్య, కడగంచి జనార్ధన్, చీరిక అంజిరెడ్డి, బోయ వెంకట్, కండగంచి వెంకటేశం, తూర్పుంటి రవి, జాజుల అంజయ్య, వంశీ, యాదయ్య, పాలగంటి నాగేష్, అన్వేష్, సంపత్, సాయి, అరవింద్, గణేష్, బోయ చింటూ, బర్రె సైదులు, జెల్లా ఈశ్వరమ్మ వెంకటేశం, మాచర్ల సంతోష్‌కుమార్, అశోక్, రాఘవేంద్ర, గుర్రం మోహన్‌రెడ్డి, గడ్డం నర్సింహా, జెల్లా పద్మ, సర్వయ్య, నర్సింహా, శంకర్, బాబు తదితరులున్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరు

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు అన్నారు. స్థానిక ఎన్నికలు, ఓటరు చైతన్యం కళా యాత్ర మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృదిద కోసం నిరంతరం పాటుపడే పాలకులను ఎంచుకోవడంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాగీరు కిష్టయ్య, ఇర్లపల్లి ముత్యాలు, కంటపాక శివ, గువ్వల చంద్రయ్య, జంగిలి కృష్ణ, కంచర్ల రాజు, మత్స్యకార్మిక సంఘం జిల్లా నాయకులు యాట



బాలరాజు, కంచర్ల రాజు, జంగిలి సాయి, కంచర్ల శ్రీరాములు, కంచర్ల చంద్రయ్య, గువ్వల నరసింహా, కొండ బీమయ్య, బొమ్మిరెడ్డి దేవిరెడ్డి, పిన్నింటి రాజమ్మ తదితరులున్నారు.

# దొంగతనాలను అరికట్టడంలో సిసి కెమరాలది కీలకం

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాలను అరికట్టడంలో ఒక్క సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానమని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. డి.నాగారం గ్రామంలో నోషి ల్యాబ్ యాజమాన్యం సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమరాలను స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో గురువారం ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడిన సమయాల్లో వారిని గుర్తించేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. గ్రామాల్లో సిసి కెమరాల ఏర్పాటుతో దొంగతనాలను, రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమాల్లో నోషీ ల్యాబ్ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు దాచెపల్లి మనోహర్‌గుప్తా, బొమ్మ రాములు, దోనూరి వెంకట్ రాంరెడ్డి, బొమ్మ మల్లేశం, రాసాల అంజయ్య, చింతకింది రమేష్, ఆలయ అర్చకులు బోగ మాదవులు తదితరులున్నారు.

# విక్రమన్న ఆశయ సాధన కోసం పాటుపడాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త

భూస్వామ్య వ్యవస్థ అంతం కోసం, పెట్టుబడి దారి, సామ్రాజ్య వాద, దోపిడి పాలక వర్గ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించే కృషిలో విక్రమన్న చేసిన విరోచిన పోరు అభినందనీయమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మామిడాల భిక్షపతి, మందారి డేవిడ్‌కుమార్, ఆర్.జనార్ధన్, ఇందూరు సాగర్‌లు అన్నారు. లచ్చుమ్మగూడెంలో విక్రమ్ 32వ వర్ధంతి వేడులకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుదె అచ్చయ్య, మందడి అమరేందర్‌రెడ్డి, కొర్ర సర్వన్, సత్తమ్మ, బుజ్జి, మంగ్ల, సత్తయ్య, అబ్బయ్య, రవీందర్, నవీన్, యాదయ్య, పెద్దులు, ఇక్కిరి సహదేవ్, సీత, అడివయ్య, బేజాడి కుమార్, కట్టా నరసింహారెడ్డి, పద్మ, సుదర్శన్, తమ్మడి అంజయ్య, ఉదయ్, రమేష్, మార్కండేయ, కొమురయ్య, వెంకటేష్, శివ, వెంకటేశం, రాములు, రామ్‌సింగ్ తదితరులున్నారు.



# చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో పేదోళ్లకు అందని ప్రభుత్వ వైద్యం

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతారావులు వైద్యుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేసినా వైద్యుల పనితీరులో మార్పు రాకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జివాజీ సాత్విక ప్రసవం కోసం బుధవారం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. ప్రసవం కోసం అన్ని వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్ థియేటర్‌లోకి పంపించారు. మత్తు డాక్టర్ ఫిజిషియన్ సలహా తీసుకోవాలని సూచించారు. తిరిగి గురువారం వచ్చిన ఆమెకు తిరిగి అదే సమాదానం చెప్పడంతో మేమ పేద కుటుంబానికి చెందిన వారమని, తమకు ప్రైవేటుకు పోయేంత లేదన్నారు. తమకు ఇక్కడే ప్రసవం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన వైద్యులు సాత్వికకు కొలెస్ట్రాల్ అధికంగా ఉందని, బిపి ఎక్కువగా ఉందని చెప్పి ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లమని బయటికి పంపించారు. నల్లగొడంకు గాని, హైద్రాబాద్‌కు గానీ వెళ్లమని సూచించారు. తిరిగి ఆస్పత్రి లోపలికి వెళ్లి వైద్యులను ప్రాదేయపడగా అక్కడ వైద్యులు ఖాళీగా కూర్చుని ప్లాట్లు, వ్యవసాయ భూముల వివరాలపై చర్చించుకుంటున్నారని, ఇక్కడ వైద్యులు వైద్య సేవలు అందించక పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత్యంతరం లేక తాము ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లగా అక్కడ తమకు ఆడ బిడ్డ జన్మించిందన్నారు. తమకు జరిగిన అన్యాయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తిరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు అభినందనలు

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డిని గురువారం హైద్రాబాద్‌లో మిర్యాలగూడ మండలం గూడూరు మాజీ సర్పంచ్ నూకపంగ విక్టోరి యాశ్రీనివాస్ అద్వర్యంలోమర్యాద పూరక్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో శంకర్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు.అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు రమావత్ కృష్ణనాయక్, బొడ్డు సైదులు, నూకపంగ మధు, రామగిరిసుధాకర్, సాయం శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మెల్ల 585వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సదంర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాలి వాహన సంఘం అధ్యక్షులు సిలివేరు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సిలివేరు నర్సింహా, వూషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్‌కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులున్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 17,18వ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆయా వార్డుల ప్రజలు మున్సిపల్ కమిషనర్ కోమటరెడ్డి నర్సింహారెడ్డికి విన్నవిం చారు. కాలనీల్లో ఎండలు ముదురుతున్న తరుణంలో రోజు రోజుకు తాగునీటి సమస్య తీవ్రమౌతుందన్నారు. వారం రోజులకు ఒక్క సారి నీటి పరఫరా జరుగుతుందని, తమకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసోజు యాదయ్యాచారి, పబ్బు రవీందర్, కొండె నర్సింహా, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్‌రెడ్డి, చీరిక దామోదర్‌రెడ్డి, పబ్బు వినోద్, సప్పిడి హరీష్‌రెడ్డి, కరంటోతు సోను, నర్సంశెట్టి రామకృష్ణ, సుభాష్, కొల్లి రామారావు, కృష్ణ, సప్పిడి వజ్రమ్మ, కురుమిద్దె నవ్య, మాధవుని వజ్రమ్మ, సబిత, జ్యోతి, సరిత తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ నెల్లికంటిని సత్కరించిన పల్లె శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల్లో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఏకగ్రీ వంగా ఎన్నికైన సందర్భంగా గురు వారం హైద్రాబాద్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మండల సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమించే సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి, ముఖ్యంగా సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సత్యంకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టడంతో ఉమ్మడి జిల్లాలో సిపిఐ మరింత పుంచుకుంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వరిస్తాయన్న దానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు నిదర్శనమన్నారు.

# బ్రహ్మోత్సవాలకు వేళాయె

మోతె.. మార్చి 13 ప్రభాతవార్త..



మండలంలోని ఉర్లుగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు సుందరంగా ముస్తాబైంది. ఈనెల 14 నుండి 19 వరకు ఉత్సవాలు నిర్వ హించనున్నారు. 14 వ తేదీ తెల్లవారు జామున శనివారం తిరు కళ్యాణ మహోత్సవం జరగనుందనీ ఆలయ చైర్మన్ కొండపల్లి వెంకట లక్ష్మీ నరసింహ రెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు.15వ తేదీన అశ్వవాహనం, అన్నారిగూడెం ఊరేగింపు, 16వ తేదిన గరుడ సేవ, ఉర్లుగొండ ఊరేగింపు,17 వ తేదీన హనుమంతుని సేవ, సర్వారం ఊరేగింపు, 18వ తేదీన శేష వాహనం , కరక్కాయల గూడెం ఊరేగింపు 19వ తేదీన గాందోలీ ఉత్సవంతో ముగుస్తుందని, కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కృతార్థులు కాగలరని తెలిపారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త*

:జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడ చౌరస్తా వద్ద గురువారం కవయిత్రి శ్రీశ్రీశ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు ఆమె విగ్రహానికి పూలవ మాలల ు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మరి ఆడపడుచు అయిన మొల్లమాంబ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన మొట్టమొదటి మహాకవిత్రి అని గుర్తుచేశారు. ప్రభుత్వం మహనీయుల కార్యక్రమాలు అధికారికంగా జరపాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ, ఎస్సై, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నువ్వుల ప్రసన్న, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సుర్వి శ్రీనివాస్, మధు, కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు ప్రభుత్వం కుమార్, బర్రె జహంగీర్, తాడూరి నరసింహ, బట్టుపల్లి రామచంద్రయ్య, కుమ్మరి సంఘం యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు బంటు అభినందనలు

*మిర్యాలగూడ. మార్చి 13 ప్రభాత వార్త.*

శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన నెల్లికంటి సత్యం ను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయ ఎనతోపాటు పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డిని కలిసి ఇరువురిని పూలమాల శాలవాలతో ఘనంగా సన్మానించారు.



## నీటి విడుదల అపాలని డిఈకి వినతి

*మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త*

హోలి పండుగ పురస్కరించుకొని శుక్రవారం నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటి విడుదల అపాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణయాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారంఎన్ఎస్పి డిఈకి వినతిపత్రాన్ని సమర్పించి మాట్లాడారు. హోలీ సంబరాల్లో భాగంగా యువత స్నానం చేసేందుకు కాలువలోకి దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ప్రమాదాల నివారణకు హోలి పండుగ రోజు నీటి దృతి పూర్తిగాతగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కర్ర దామోదర్‌రెడ్డి, మిర్యాలగూడమండలం మాజీ అధ్యక్షులు మల్లికంటి సైదయ్య, బిజెపి నాయకులు బాబ్లీనాయక్, లింగరాజు, గుండెబోయిన శివ,మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ ఎంఎంఖాన్ మృతి

*మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన సిపిఎం నాయ కుడు, మాజీ కౌన్సిలర్ ఎంఎం ఖాన్(70) అనారోగ్యంతో గురువారం హైద్రాబాద్‌లో మృతి చెందారు. సిఐటియూ నాయకుడిగా, అవాజ్ రాష్ట్ర నాయకునిగా పనిచేశారు. అంతకుముందుఆర్టీసి కండక్టర్‌గా విధులు నిర్వర్తించారు. అ తర్వాత అమెరికాకు వెళ్లిపోయి కొన్నేళ్లు తర్వాత ఇండియాకుతిరిగి వచ్చిహైద్రాబాద్‌లో అమ్మ అసుపత్రిని ఏర్పాటు చేశారు. ఎంఎంఖాన్‌కు భార్య, ముగ్గురు కుమారులున్నారు. అయన మృతదేహాన్ని అయా రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లుగౌతమ్‌రెడ్డి, పాండు, అయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఎండి అంజాద్, జర్నలిస్టులు ఖాజా హమీదొద్దీన్,ఎండి అస్లాం, అయూబ్, ఖాజా నాజీమొద్దీన్, లక్ష్మణ్‌లున్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి పరామర్శ: ఎంఎంఖాన్ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి దంపతులు హైద్రాబాద్‌లో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ సిపిఎం పార్టీకి అయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



# బిటి రోడ్డు నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:*

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్‌రాఘవపురం నుండి ఎర్రబెట్టు తండా మీదుగా బ్రాహ్మణపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాఘువాపురం దగ్గర శంకుస్థాపన చేసిన రాఘువపురం నుండి ఎర్రబెట్టు తండా వరకు 7.25 కి.మీ నిర్మాణం పనులు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటుచేసిన బోర్డు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. 2023 మార్చి 23న పనులు ప్రారంభించి 2024 సెప్టెంబర్ 9 వరకు పూర్తిచేయాలని ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద మూడు కోట్ల 17 లక్షల 29 వేల రూపాయల నిధులతో పని చేస్తున్నట్టుగా బోర్డుపై ప్రదర్శించినారన్నారు. 2024 సెప్టెంబర్ 23 నుండి 2029 సెప్టెంబర్ 22 వరకు మెయింటెనెన్స్ కింద ఐదు సంవత్సరాల గాను 20 లక్షలు రూపాయలు ఖర్చు చేయనున్న పనులను కోర్టుకు వెళ్లి కేసు వేసి పనులను దక్కించుకున్న శ్రీ రాఘవేంద్ర కన్స్ట్రక్షన్స్ వాళ్ళు రెండేళ్లయినా పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ డివిజన్ కార్యనిర్వాక ఇంజనీర్ పర్యవేక్షణలో జరగాల్సిన పనులు ఎందుకు ఆగిపోయినాయో సమాధానం చెప్పాలని అన్నారు. అర్ధాంతరంగా పనులు ఆగిపోయిన రోడ్డును స్థానిక ఎమ్మెల్యేను లక్ష్మీదేవిగూడెం ప్రజలు తీసుకెళ్లి చూయించినప్పటికీ నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్ అయినప్పటికీ కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా నిధులను వెంటనే రావట్టేందుకు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు. కాంట్రాక్టర్ చేసిన కల్వర్టు పనులకు సుమారు 40 లక్షల రూపాయలు బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నట్టుగా తెలుస్తుందన్నారు. రోడ్డు విషయంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఈ మూడు గ్రామాల ప్రజల తోటి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, లక్ష్మీదేవిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ధర్మ బస్వారెడ్డి, సీనియర్ నాయకులు మేకల బాలయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, దొడ్డి బాలయ్య, కొక్కలకొండ బిక్షపతి, బండి బాలకృష్ణ, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

*భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త*




:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి, బకాయి ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ లను తక్షణమే విడుదల చేయాలని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ,.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, కొటారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30!! నిధులు, కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని, కానీ దానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదని గత బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించరని, ఈ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ లో ఉన్నటువంటి 4300కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేసి విద్యారంగాన్ని ప్రోత్సహించాలని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాల నిర్మాణానికి తగిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్ ,భవాని శంకర్, పూజిత ,ఇందు, నేహాల్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

*మిర్యాలగూడ. మార్చి 13 ప్రభాతవార్త*

ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధికరణపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయలంలో గురువారం జరిగిన అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ గురించి దరఖాస్తు దారులు మున్సిపాలిటీకి వస్తే అవగాహన ఉన్న అధికారిగాని సిబ్బందిని హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించాని అన్నారు. ఆస్తి, నీటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. అంకితభావంతో పని చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి వార్డులో నీటి సరఫరా, పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని పేర్కొన్నారు . జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద మార్చి నెల ఒకటో తారీకు నుండి చౌక ధరల దుకాణాలకు బియ్యం 50 శాతం మాత్రమే సరఫరా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజులు మాత్రమే బియ్యం ప్రజలకు అందలేదని ప్రస్తుతం అందిస్తున్నామని ఆయన తెలిపారు. బియ్యం సరాఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో వేసవిలో తాగు నీటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణలో జాప్యం చేస్తున్నారని , పూర్తి స్దాయిలో సమాచారం ఇవ్వడంలో మున్సిపాలిటి అధికారులు నిరక్ష ్యల్ల చేస్తున్నారని కొందరు బాధితులు జె.సి దృష్టి కి తీసుకేళ్లారు. దీంతో ఆయన కమీషనర్ , సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి.వెంకన్న టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య ,సిబ్బంది



## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త*

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 17,18 తేదీల్లో 48గంటల పాటు సమ్మెకు సంబంధించిన నోటీసులు బుధవారం మిర్యాలగూడ సిడిపిఓ కార్యాలయంలో కవితకు అందజేసినట్లు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బొందు పార్వతి, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీపథకాన్ని మొబైల్ అంగన్‌వాడీ సెంటర్‌ను వెంటనేరద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండాఅపాలని, అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 17న 18, తేదీల్లో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నసమావేశానికి అంగన్‌వాడీ సంఘాలకతీతంగా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీదాబేగం,షాహీన్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

..భువనగిరి మార్చి 13 ప్రభాతవార్త

: యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు.గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ



అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. జూమ్ మీటింగ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలె క్టర్ హనుమంత రావు, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ హరి కృష్ణా,సి పి ఓ శామ్యూల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జల వనరులను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



భూగర్భ జలవనరులను పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూగర్భ జల కేంద్ర బోర్డు మీరు పారుదల వనరులు నదుల అభివృద్ధి గంగాపూర్ జీవన విభాగం జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జల అభివృద్ధి, నిర్వహణ విధానాలపై టియరౌ!! శిక్షణా టీఎలకు, టీసీలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. భూగర్భ జల కేంద్ర బోర్డు, ప్రాంతీయ సంచాలకులు జి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలవనరులను పెంచడానికి వాన నీటిని సంరక్షి ంచడానికి ఇంకుడుగుంటలు, చెక్ డ్యాములు, రీఛార్జి స్ట్రక్చర్స్ కట్టాలని, నరేగా కింద వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, సోపీట్లు, ఇంకుడు గుంటలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో కృష్ణ, మూసీ నదుల ప్రవాహాలు ఉన్నప్పటికీ అలాగే ఎన్ ఎస్ పి, ఎస్ ఆర్ ఎస్ పి ల ద్వారా సాగునీరు, త్రాగునీరు లభ్యత ఉన్న గాని గ్రౌండ్ వాటర్ చాలా మండలాలలో తగ్గిపోతుందని కలెక్టర్ ఆన్నారు. కృత్రిమ వనరుల ద్వారా వచ్చిన నీటిని వొడిసిపట్టి భూగర్భ జలాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గ ంలోని కొన్ని మండలాలలో భూపొలలో మార్పులు,బండల వల్ల నీరు భూమిలో ఇంకడండం లేదని, అలాంటి చోట ప్రత్యేక చొరవ చూపి రీచార్జి స్ట్రక్చర్స్ కట్టాలని, వీలైన చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. టీసీలు ,టి ఏ లు ప్రత్యేక శ్రద్ధ చూపి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహనపరిచి, వాన నీటిని, అలాగే వృధాగా పోతున్న నీటిని వొడిసిపట్టడానికి ఇంకుడు గుంటలు, బోర్ల దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్లు, కట్టుకోనే విధంగా అవగాహనపరిచి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూగర్భ జల సంరక్షణ నిర్వహణ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేస్తూ సూర్యాపేట జిల్లాలో సిజిడబ్ల్యూబి ద్వారా పూర్తి చేయబడిన మ్యాపింగ్ పనులను కలెక్టర్ ప్రసంశించారు. ఫీల్డ్ అధికారులంతా సమగ్ర నీటి నిర్వహణ కార్యక్రమంలో పూర్తిగా పాల్గొనాలని కలెక్టర్ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ వాల్టా చట్టాన్ని అందరూ అమలు పరచాలని అధికారులకు సూచించారు. మానవాళికి నీరు, గాలి చాలా ముఖ్యమని న్యూ లేఔట్నలో వాటర్ ను అమలుపరచాలని 10 శాతం గ్రీనరీ, సోఫిట్స్ లేకుండా అనుమతులు ఇవ్వవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. నూతనంగా కట్టే ఇళ్లకు సోఫిట్స్ లేకుండా కూడా అనుమతులు ఇవ్వవద్దని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భావితరాలకు మంచి నీరు, గాలి అందాలన్న ఇప్పటినుండి వాన నీటిని ఒడిసిపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ ఎస్ విటల్, టి రాజబాబు సూర్యాపేట జిల్లా ఆక్విఫర్ మ్యాపింగ్ మరియు నిర్వహణ ప్రణాళికలు, కృత్రిమ రీఛార్జ సాంకేతికలు, నీటి సంరక్షణ అనే అంశాలపై సాంకేతిక ప్రదర్శనలు ద్వారా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, జిల్లా భూగర్భ జల అధికారి బాలు , భూగర్భ జలబోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## -పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నాపత్రాలు

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



ఈనెల 21 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.పరీక్ష కేంద్రంలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు స్పష్టమైన అదేశాలు ఇచ్చారు.వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రశ్న పత్రాలు సైతం మిర్యాలగూడకు చేరుకోగా ఎంఈఓ బాలునాయక్ సమక్షంలోవిద్యాశాఖ అధికారులు వాటిని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. ఈ కార్యక్రమంలో పేపర్‌కస్టోడియన్లు గుడిపాటి కోటయ్యయాదవ్, కందిమళ్ల వెంకట్‌రెడ్డిల అధ్వర్యంలో సిఎస్‌డివోల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్‌కు సీలు వేయనైనది.పదో తరగతి వార్షిక పరీక్షకు మొత్తం 2750 మంది విద్యార్థులు-మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్2024-25 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి వార్షిక పరీక్షకు మొత్తం 2750 మంది విద్యార్థులుహాజరుకానున్నట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ తెలిపారు. మొత్తం 12 పరీక్ష కేంద్రాల్లో 2750 మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల-200,బాలికల ఉన్నత పాఠశాల-200, సెయింట్‌మేరీ-200, బారత్‌స్కూల్-150, చైతన్య-200, బకాల్‌వాడీ-200, ఎస్పీఅర్-280, కాకతీయ-240, కృష్ణవేణి-240, అభ్యాస్-280, శ్రీ చైతన్య-280, శివాని పాఠశాల్లో 240మంది చొప్పున విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

# మొల్లమాంబ అశయ సాధనకు కృషి చేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



ప్రముఖ మహిళా రచయిత్రి మోల్లమాంబ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూకృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారె డ్డి(బిఎల్‌అర్) అన్నారు. గురువారం పట్టణంలో మొల్లమాంబ 585వ జయంతి సందర్భంగా కుమ్మరి సంఘం అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినకుమ్మర మెల్లమాంబ విగ్రహ అవిష్కరణ చేసి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి రచించిన మొల్ల రామాయణం అ రోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది అమె మంచి కీర్తి గడించిందన్నారు. మొల్ల తమ జీవితాంతం రచించిన కవితలు తెలుగు మాట్లాడే చోట వారి సరళత, తీవ్రమైన అధ్యాత్మిక ఉత్సాహం గత ఐదు వందల సంవత్సరాలుగా వాటిని ప్రజాదరణ పొందేలాచేశాయని, అమె జీవన విధానం ఎంతో మందికి అదర్శం అని,వారి కీర్తిని రానున్న తరాలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షుడు జమ్మిశెట్టి వేణుగోపాల్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, కామిశెట్టి శ్రీనివాస్, రామకృష్ణ, నీలకంఠం భాస్కర్, చలికంటి రాములు, బాలకృష్ణ, పోలేపల్లి శేఖర్, అంజయ్య, పుల్లారావు, నర్సింహ్మా రేణుబాబు, లక్ష్మినారాయణ,చల్లికంటి యాదగిరి, కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




విద్యాశాఖ బలోపేతం, నూతన విద్యా విధానం, తదితర అంశాలపై రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ యెగితారాణా, కమిషనర్ ఇవి నర్సింహారెడ్డి,లు హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా యెగితా రాణా మాట్లాడుతూ ఎస్సీ ఈఆర్టీ తెలంగాణ ఆద్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మోళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో కృత్రిమ మేథను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందని ,ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని ,ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి , ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కలక్టరేట్ కలెక్టర్ సమావేశమందిరం జిల్లా కలేక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , విద్యాశాఖ అధికారి ఆశోక్, జనార్దన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ర్యాంకర్ అశోక్ కి ఘన సన్మానం

*మిర్యాలగూడ మార్చ్ 13 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన తేజవత్ అశోక్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం,బంజారా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద శాలువా, బొకె తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్,దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ నాయక్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.కాబోయే డిప్యూటీ కలెక్టర్ అశోక్ నాయక్ ను బంజారా నిరుద్యోగ యువతీ,యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ గురుకులం పాఠశాలలో చదవి అశోక్ నాయక్ ర్యాంక్ సాధించి పలువురి మన్ననలు పొందడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్,సీతారాం నాయక్,మత్రు నాయక్,రవీందర్ నాయక్, మక్ల నాయక్,శంకర్ నాయక్, నాని నాయక్,జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 నుండి ఒక పూట బడులు

*వేములపల్లి,మార్చ్ 13ప్రభాత వార్త:*



పాఠశాల విద్యా కమిషనర్!! డైరెక్టర్ ఆఫ్ పాఠశాల విద్య ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలకు ఒక్క పూట బడులు నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పరిధిలో పనిచేసే పాఠశాలల లో ఉదయం8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు పనిచేయనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలు నిర్వహించే ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 1:00 నుండి 5 గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని, ఏప్రిల్ 23 విద్యా సంవత్సరం ముగింపు రోజ న్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*...మోతె మార్చి 13 ప్రభాత వార్త..*



మండలం లోని అన్నారి గూడెం లో గల ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఐశ్వర్య ఎమ్మెల్యేగా , యస్వంత్ కలెక్టర్ గా, అచ్యుత్ డీఈవో గా , చరణ్య ఎంఈఓ గా అభిరామ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కొర్ర రాములు, ఉపాధ్యాయులు మధుసూదన్ రావు ,బ్రహ్మయ్య, బగ్గు లాల్, శంకర్, సంధ్య స్కూల్ చైర్మన్ అరుణశ్రీ, ఏలూరి కృష్ణ, చింతలపాటి రవి, ఆలకుంట్ల ముత్తయ్య, అర్వపల్లి గణేష్, ఇంద్రాల శ్రీను, ఆలకుంట్ల లింగయ్య విద్యార్థుల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

## పల్లె దవాఖన ను సందర్శించిన కేంద్ర బృందం

*..మోతె .. మార్చి 13 ప్రభుత్వ వార్త..*

.మండల పరిధిలోని నామవరం లో నీ పల్లె దవాఖన ను జాతీయ నాణ్యత ప్రమాణాల టీం సభ్యులు గురువారం పరిశీలించారు. పల్లె దవాఖనా లో సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయి, రోగులకి వైద్య సేవలు అందుతున్నాయో లేదో గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ప్రభుత్వం ఆస్పత్రుల పై విశ్వసనీయతను పెంచేందుకు ప్రభుత్వం ఎన్ క్యూ ఏఎస్ ను ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. టీం సభ్యులు ఉప కేంద్రాన్ని

## టి బి పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలి

*.దామరచర్ల,మార్చి 13 ప్రభాతవార్త*



క్షయ, టీబి వ్యాధి అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని క్షయ వ్యాధి లక్షణాలు దగ్గు తుమ్మడం ఉమ్మి వేయడం ద్వారా గాలి లో కలుస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన వాళ్లకు వ్యాపిస్తుందని ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు క్షయ వ్యాధితో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారి డాక్టర్ బెస్లీ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పుట్టల శ్రీనివాస్ అన్నారు. గురువారం దామరచర్ల పరిధిలోని వాడపల్లి అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీ న్నియదు జరిగిన టీబి నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరల్డ్ ఆరోగ్య సంస్థ అధికారి డాక్టర్ బెస్లీ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పుట్టల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని (టీబి రోగం )నిర్మూలన ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి అనాదికాలం నుండి బాధలకు. మరణాలకు ప్రధాన కారణం అవుతుందని ఈ వ్యాధిని పురాతన మానవ వ్యాధుల్లో ఒకటిగా నమ్ముతారని ఏళ్లు తరబడి క్షయ వ్యాధి అనేది వైద్యపారమైన చిక్కులు సామాజి క ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ వల్ల వస్తుంది అని శ్వాసకోశ మార్గం ద్వారా వ్యాపిస్తుందని క్షయ వ్యాధి సోకిన వ్యక్తులలో 10 శాతం మంది వ్యక్తులలో మాత్రమే యాక్టివ్ క్షయ వ్యాధిని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. మిగిలిన వారు బయటకి కనబడకుండా ఉంటారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయి అవగాహన కల్పించి వ్యాధి సోకిన వారికి వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడి ఎం హెచ్ ఓ పుట్టల శ్రీనివాస్, జిల్లా టీబీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్ర వర్తి, జిల్లా ఆరోగ్య ఉప విద్యాధికారులు గీత వాణి, వేణుగోపాల్ రెడ్డి, కేశ రవి, ఎండీ మహేష్.డాక్టర్ దస్తగిరి రాసి సిమెంట్ సిబ్బంది మోజేషు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే సనాతన ధర్మ పరిరక్షకుల

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



మహిళలే సనాతన ధర్మ పరిరక్షకులని విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి తెలంగాణ ప్రాంత సహ సంయోజిక సద్ది శ్రీవాణి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో దుర్గామాత ఉత్సవ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో సత్సంగం ని ర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలే స నాతన ధర్మ పరిరక్షకులని ,తల్లులు తమ పిల్లలకు జీజియా మాత లాగ చి న్నప్పటి నుండి చదువుతో పాటు ఉత్తమ సంస్కారాలు,ధైర్య సాహసాలు నేరి ్పంచాలన్నారు .మన సనాతన ధర్మంలో తల్లి ఒడే మొదటి సంస్కార ేఎర్కొన్నారు. మహిళలు వారానికి ఒక గంట సేపు సత్సంగం ని ర్వ ద్వారా మనందరిలో ఐక్యతా భావం,మానసిక ప్రశా ం త త తో పాటు తెలిపారు.. ఈ కార వ ంలో వి.హెచ్. పి. వ ా తృశక్తి సూర్యాపేట జిల్లా సంయోజిక రౌతు కా ఎ క ృ ష్ణవేణి,నాగవెల్లి మ ంగతా యి అంజి పాల్గొన్నారు.

పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కోటాచలం, టీం సభ్యులు రాధిక, ఉమామహేశ్వరి, డాక్టర్ మనీ రత్నం, డాక్టర్ వీరేంద్రనాథ్, డాక్టర్ అఖిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు. విడుదల

*మోతె..మార్చి13 ప్రభాత వార్త..*



రైతాంగానికి మద్దతు ధరల చట్టం చేయాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఎండి పోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో ని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు వెళుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం ను పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. రైతాంగానికి మద్దతు ధరల చట్టం చేయాలని కోరుతూ చలో ఇందిరా పార్కు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకత్వాన్ని అరెస్టు చేయడానికి ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గాజుల అశోక్ ఎన్నిక

*..నూతనకల్.. మార్చి 13 ప్రభాత వార్త*



మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా గాజుల అశోక్ ని ఉపాధ్యక్షునీగా కారింగుల రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మాపై నమ్మకం నుంచి మా ఎన్నికకు సహకరించిన మండల నాయకులకు,గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్రు ప్రసాద్ రావు, ఓ బి సి సెల్ మండల అధ్యక్షులు కారింగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల సైదులు, సంద ఉపేందర్,వనం లింగమల్లు, బంటు సాయిరాం,ఏర్పుల లింగయ్య,గాజుల రవి,మన్నెం వంశి,సంద రాము,పిట్టల హుస్సేన్,గాజుల బిక్షం,పెసరి శ్యాము,అకిటి కృష్ణ,గాజుల కృష్ణయ్య,గాజుల సురేందర్, బంటు రామకృష్ణ, బంటు సైదులు, నెల్లుట్ల శ్రీను, నెల్లుట్ల సైదులు(మాజీ ఉపసర్పంచ్), ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, ఎనిగితల సోమయ్య,ఉప్పుల శ్రీశైలం, మన్నెం ముత్తయ్య, డిండిగల గంగయ్య, ఏర్పుల వెంకన్న, ఏర్పుల లింగయ్య, ఏర్పుల ఎలెజెర్, గాజుల తిరుమల, బొడ్డు సైదులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారాబంది విధానాన్ని రద్దు చేసి నిరంతరాయంగా సాగు నీటిని అందించాలి

*.తుంగతుర్తి మార్చి 13 ప్రభాతవార్త*

వార బంది విధానాన్ని రద్దుచేసి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా పంట పొలాలకు నిరంతరాయంగా సాగు నీరు అందించాలని కోరుతూ గురువారం రైతులు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ రైతు వేసిన పంట నష్టపోకుండా ఉండాలంటే ఏప్రిల్ 15 వరకు నెల రోజుల వరకు నీటిని నిరంతరాయంగా విడుదల చేసి ఎండుతున్న పంటలని కాపాడాలని, కోరారు ఇప్పటి వరకు రైతు లు వరిపంటల మీద చాలా పెట్టుబడి పెట్టి ఖర్చు చేశారని, వారాబంది విధానంతో రైతులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వారిపొలాలు ఎండిపోతున్నాయని అన్నారు ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయకపోతే రైతులు భారీ స్థాయిలో నష్టపోతారని, అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని, రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, రుణమాఫీ పూర్తి చేయలేదని, సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వలేదని అన్నారు ప్రభుత్వ స్పందించి సాగునీరురైతులకు నీరందించకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారా దీక్షకు సిద్ధమేనని అన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, నాయకులు నర్సింహా రెడ్డి, గాజుల మహేందర్, కత్తుల నరేష్, సత్యనారాయణ, లింగయ్య, రఫీక్, యాదగిరి, సాయికృష్ణ, శ్రీనివాస్, సంక్రు నాయక్, లింగస్వామి, మహేష్, రమేశ్, నవీన్పాల్గొన్నారు

# వేసవిలో సరిపడా నీరు త్రాగాలి

*.నూతనకల్ మార్చి 13. ప్రభాతవార్త*

..ఈసారి మార్చి ఆరంభం నుండే ఎండలు దంచి కొడుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో అనారోగ్య సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఇప్పటినుంచి జూన్ మాసం ప్రథమార్గం వరకు సూర్య తాపం కొనసాగే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో ప్రజలు తగినంత నీటిని తీసుకుంటూ శరీర ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశిత రెడ్డి పేర్కొన్నారు.వేసవిలో ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం ప్రభాత వార్తకు వివరించారు.. శరీర ఉష్ణోగ్రత పెరిగితే.... ఎండలు ఎక్కువైనప్పుడు శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరుగుతుంది. దీనితో శరీరంలో నీరు బాగా పోవడం వలన డీహైడ్రేషన్ తో పాటుగా జీర్ణకోశ సంబంధిత వ్యాధులు,విరోచనాలు,గుండె వలయాలలో మార్పులు, రక్తపోటులో హెచ్చు తగ్గులు, మూత్రపిండాలలో రాళ్లు, మూత్ర నాలాల సమస్యలు, వేడి దద్దుర్లు వచ్చే అవకాశం ఉంటుంది. తగినంత ఆక్సిజన్ అవసరం..వేసవిలో సాధారణంగా మూత్రపిండాలలో సమస్య ఎక్కువగా ఉంటుంది.శరీరానికి సరిపడా నీరు త్రాగకపోవడంతో పాటు గాలిలో తేమశాతం తక్కువగా ఉండి బయటకు ఎక్కువగా విసర్జిస్తుంది.దీనితో పలు రకాల సమస్యలు తలెత్తుతాయి.మన శరీరంలో కండరాలకు తగిన ఆక్సిజన్ అవసరం.ఉష్ణోగ్రతల ప్రభావంతో శరీరంలో నీరు తగ్గినప్పుడు కండరాలు పట్టేస్తాయి. కండరాలకు శరీరం నుంచి తగిన ఆక్సిజన్ అందినప్పుడు ఇతర



వర్గాలలో అవసరాలను తీర్చుకునే క్రమంలో ప్లాస్టిక్ యాసిడ్ ఉత్పత్తి చేస్తాయి.దీనితో కిడ్నీలపై ప్రభావం చూపి అవి పెయిలయ్యే అవకాశం ఉంటుంది. నీళ్ల విరోచనాలతో కూడా కిడ్నీలు పాడవడానికి ఆస్కారం ఉంటుంది. దీర్ఘకాలిక రోగులు జాగ్రత్తలు వహించాలి...బిపి వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని,అవసరం అయితే డాక్టర్లను సంప్రదించి వారి సూచనలు పాటించాలి.వేసవిలో వచ్చే అనేక అనారోగ్య సమస్యలకు తలనొప్పి,తొలి హెచ్చరిక గా భావించాలి.వెంటనే తగ్గకుంటే డాక్టర్లను సంప్రదించాలి.ఈ కాలంలో ఒత్తిడి నిద్రలేమి, చికాకు,ఉత్సాహం తగ్గడం,నీరసించి పోవడం వంటి లక్షణాలు చాలా మందిలో కనిపిస్తాయి. సాధారణ నేను వ్యాయామం అవసరం..వేసవిలో అతి చల్లని నీటిని అసలు తాగవద్దు అతిగా వ్యాయామం కూడా చేయడం సరికాదు.తగిన విరామంతో సరిపడా నీరు తీసుకుంటూ వ్యాయామం చేయాలి.చల్లని నీటితో స్నానం చేయడం శరీర భాగాలను కడుక్కోవడం సరికాదు.ఎండలో తిరిగి వచ్చిన వారు ఒక్కసారిగా చల్లని నీటిని తాగితే స్నానం చేస్తే రక్తనాళాలు కుషించుకుపోయే అవకాశం ఉంటుంది.దీనితో గుండెపోటుకు గురి అయ్యే అవకాశాలు ఉంటాయి.కాబట్టి ఎండ నుండి వచ్చిన వారు సాధారణ నీరు త్రాగడం శ్రేయస్కరం.చల్లని నీరు, రసాయనాలు తీసుకోవడంతో గొంతు నొప్పి,ఇతర సమస్యలు వస్తాయని గుర్తుంచుకోవాలి. జాగ్రత్తలు..రోజు ఎండలో కాకుండా నీడ ప్రదేశాలలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి.శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా నీరు త్రాగాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. సి విటమిన్ పుష్కలంగా ఉండే పదార్థాలు మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలి. కాటన్,వలుచటి వస్త్రాలు ధరించడం మంచిది. పనికి వెళ్లినవారు ఏకధాటిగా ఎండలో ఉండకుండా మధ్యలో విరామం తీసుకోవాలి. వడదెబ్బతో బాధపడుతున్న వ్యక్తులను చల్లని నీటితో స్పాంజ్ చేయాలి.అయినా మెరుగుదల కనపడకపోతే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.అర్హత గల వైద్యులచే చికిత్స పొందాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు పొందవచ్చు.ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు వద్ద,ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచడం జరుగుతుందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.

# సాగు నీరిచ్చి రైతులను ఆదుకోవాలి

**. ఎండిన వరికి ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి**

*తుంగతుర్తి, మార్చి 13 ప్రభాతవార్త*

సాగు నీరిచ్చి రైతులను ఆదుకోవాలి ఎస్సారెస్పీ కాల్వలకు నీళ్ల ఇచ్చి ప్రభుత్వం ఎండుతున్న పంటలను కాపాడాలని రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం ఎండిన వరి పంట పొలాలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యం లో రైతులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించి నా అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పటికే దెబ్బతిన్న వరి పంట లకు సంబంధించి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.సన్నధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ నేటికీ పూర్తి స్థాయిలో అందలేదన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ... ఎస్సారెస్పీ కాలువను నమ్ముకొని వరి పంట సాగు చేస్తే నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక



ఎమ్మెల్యే మందుల సామేల్ రైతు కుటుంబం నుంచి వచ్చాడని, రైతుల కష్టాలు కూడా ఎమ్మెల్యేకు తెలుసు అని వెంటనే సాగు నీరును రప్పించి ఈ ప్రాంతంలోని ఉండే పంట పొలాలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎండుతున్న పంట పొలాల పరిస్థితిని వివరించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, దొంగరి శ్రీనివాస్, గోపగాని రమేష్, పల్లె రాములు, మట్టిపల్లి వెంకట్, కడారి దాను, ప్రవీణ్, పోతరాజు, శేఖర్, సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*మోతె.. మార్చి 13 ప్రభాత వార్త*

పాలేరు వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాదవేందర్ రెడ్డి గురువారం తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కారులో నుంచి 2.5లక్షల నగదు అపహరణం

*నేరేడుచర్ల, మార్చి13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్డులో గంగోత్రి ఆసుపత్రి ముందు కారులో ఉంచిన రూ 2.5లక్షల నగదును గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అపహరించినట్లు బాధితుడు కనకపూడి మహేష్ తెలిపారు. బాధితుడు గంగోత్రి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కనకపూడి మహేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 8.50 గంటలకు ఖమ్మంలోని ఓ బ్యాంకులో నగదు వేసేందుకు గాను కారులో రూ. 3లక్షల నగదు బ్యాగులో పెట్టి అందులో ఉంచినట్లు తెలిపారు. చిన్న పని ఉండడంతో కారును రోడ్డుపైనే నిలిపి ఆసుపత్రికి వెళ్లి 5 నిముషాల వ్యవధిలో తిరిగి కారు వద్దకు చేరుకున్నట్లు తెలిపారు. కారులో ఉంచిన నగదును చూసుకోకుండా ఖమ్మం వెళ్లి బ్యాంకు వద్ద చూసుకోగా అందులో రూ.2.5 లక్షల నగదు పోయినట్లు గుర్తించాడు. కేవలం రూ.50వేలు మాత్రమే బ్యాగులో ఉండడంతో ఎవరో దొంగిలించి ఉం టారని గుర్తించినట్లు తెలిపారు. ఖమ్మం నుంచి వచ్చి నగదు పోయినట్లు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# గ్రూపు!!2 ర్యాంకర్లను అభినందించిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం లో ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్స్ పరీక్షలలో బాగా చదువుకొని ,తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చి, జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తెచ్చిన ఆ నలుగురుని కలెక్టర్ తేజ స్ నందలాల్ పవర్ గురువారం అభినందించారు. అనంతరం కలెక్టర్ వారితో మాట్లాడుతూ మీరు ఎంచుకొనె ఉద్యోగం ప్రజలకు సేవ చేసే విధంగా, మీ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని ,మనం ఎక్కడ నుండి వచ్చాం అనికాకుండా, ఏమి చేయాలనుకున్నామనేది ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్పాడు మండలం మహ్మదాపురం గ్రామం నుండి గ్రూప్ 2 పరీక్షలలో నాలుగో ర్యాంకు సాధించిన శ్రీరామ్ మధు, నూతనకల్ మండలం చిలపకుంట్ల గ్రామం నుండి 63 ర్యాంకు సాధించిన మద్దిడి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ మండలం లక్ష్మీ ృపురం గ్రామానికి చెందిన 293 ర్యాంకు సాధించిన మాణిక్యం వేణు, మహమ్మదాపురం గ్రామం నుండి 326 ర్యాంకు సాధించిన శ్రీరామ్ నవీన్ లతో వారి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. తను ఐఏఎస్ కావడానికి కష్టపడ



కష్టపడిన తీరును వారికి కలెక్టర్ వివరించారు, మనసుపెట్టి చదివితే ఎదైన సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .జిల్లాలోని గ్రూప్ టు పరీక్షలలో విజయం సాధించిన ఈ నలుగురు రైతు కుటుంబాలను నుండి రావడం చాలా సంతోషకరంగా ఉందని తమ తల్లిదండ్రుల కోర్కెలను నెరవేర్చిన వారయ్యారని కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ వీవి అప్పారావు కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ చోరీ కి పాల్పడితే కఠినచర్యలు

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి13,ప్రభాతవార్త*

:విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చోరీకి పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని డి పి స్క్వాడ్ డీఈ స్వామి అన్నారు.సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అధికారులు,డీ పీ స్క్వాడ్ డీఈ స్వామి సంయుక్తంగా గురువారం హుజూర్‌నగర్, గోపాలపురం ఇటుక బట్టిలలో వినియోగించే విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు.అనంతరం డీఈ స్వామి విద్యుత్ వినియోగం పై బట్టీల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ చోరికి పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ సిబ్బంది ఉపేందర్,విద్యుత్ లైన్ఇన్స్పెక్టర్ బ్రహ్మం,లైన్‌మన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య

*భువనగిరి, మార్చి 13 ప్రభాతవార్త:*

రాష్ట్ర శాసనసభ చరిత్రలో నేటి రోజు చీకటి రోజుగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభివర్ణించారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. శాసనసభ నుంచి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యగా ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్బంధ అ ప్రజాస్వామిక పాలన చేస్తూ రాష్ట్ర పరువు తీస్తున్నారన్నారుసూర్యాపేట శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతున్నప్పుడు అనేకమార్లు ప్రభుత్వ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు మాట్లాడకుండా ఇబ్బంది పెట్టడం జరిగిందని. పైగా వారు గట్టిగా మాట్లాడినారని, ప్రశ్నిస్తున్నారని, ప్రశ్నించే గొంతుకలను నొక్కేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని స్పష్టంగా నిరూపితమైందన్నా రు. ఈ అసెంబ్లీ సెషన్



కాలం వారిని సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాకు సంబంధించిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఏకైక వ్యక్తిగా వారు ప్రయత్నిస్తూ ఉంటే ఆ ఒక్క గొంతుకను కూడా ఈరోజు నొక్కేస్తూ సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇది ఏమాత్రం కూడా సమర్థ నియం కాదని,ఈ ప్రభుత్వము యొక్క అహంకార ధోరణి బట్టబయలు అయిందని ఆమె విమర్శించారు.

# ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13*

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంటర్మీడియేట్ పరీక్షల్లో భాగంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో టిజిడబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు.గురువారం నిర్వహించిన పరీక్షల్లో జెనరల్ సబ్జెక్టులో మొత్తం 194 మంది విద్యార్థులకు గాను 182 మంది విద్యార్థులు, ఒకేషనల్ లో 38 మంది విద్యార్థులకు గాను 34 మంది విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.డిఐఈఓ దస్రూ పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేశారు.